ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
శ్రీ సత్యసాయి
జిల్లా వార్తలు
మంగళవారం 19 నవంబరు 2024



# పుట్టపర్తికి పండగొచ్చింది..

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక పట్టణం పుట్టపర్తికి పండగొచ్చింది. సత్యసాయి నామస్మరణతో పులకించిపోయింది. సత్యసాయిబాబా 99వ జయంత్యుత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు వేణుగోపాల స్వామి రథోత్సవం భక్తుల సాయినామస్మరణ నడుమ అట్టహాసంగా సాగింది. సత్యసాయి సత్యనారాయణ స్వామి వ్రతాలను ప్రశాంతి నిలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

7


సత్యసాయి సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు


రథోత్సవం ముందు కోలాటం ఆడుతున్న భక్తులు


రథానికి హారతి పడుతున్న ఆర్జే రత్నాకర్

## వివక్షకు వ్యతిరేకంగా
# కనకదాస పోరాటం

- కురుబలలో ఆయన జన్మించడం గర్వకారణం
- కూటమి ప్రభుత్వంతో రాష్ట్రంలో స్వర్ణయుగం ఆరంభం
- కురుబలకు సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యం
- బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత
- ఘనంగా భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంత్యుత్సవాలు




కనకదాస జయంత్యుత్సవాలకు హాజరైన కురుబలు, మాట్లాడుతున్న మంత్రి సవిత

అనంతపురం ప్రెస్‌క్లబ్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు భక్త కనకదాస అని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నగరంలో సోమవారం నిర్వహించిన కనకదాస రాష్ట్రస్థాయి జయంత్యుత్సవాలలో ఆమె ప్రసంగించారు. ముందుగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన కురుబలు ఆర్ అండ్ బీ అతిథి గృహం నుంచి గుత్తి రోడ్డులోని భక్త కనకదాస విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. కనకసదా విగ్రహానికి మంత్రి, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర స్థాయి వేడుకలను మంత్రి ప్రారంభించారు. కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీల అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ కంకణం కట్టుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో రాష్ట్రంలో స్వర్ణయుగం మొదలైందని అన్నారు. బీసీలను గుర్తించి, వారు అన్ని రంగాల్లో ముందుండాలని కోరుకునే ఏకైక పార్టీ తెలుగుదేశం అని అన్నారు. జిల్లాలో రెండు


(తరువాయి 6లో..)

## కలెక్టర్ నివాళి


కనసదాస చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్

పుట్టపర్తిరూరల్, నవంబరు18(ఆంధ్రజ్యోతి): భక్త కనకదాసకు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఘన నివాళి అర్పించారు. జిల్లాకేంద్రంలోని సాయిఆరామంలో ఫంక్షన్ హాల్‌లో సోమవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భక్త కనకదాస జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కలెక్టర్ టీఎస్ చేతన్.. భక్త కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మార్పుకోసం కృషిచేసిన మహనీయుడు కనకదాస అన్నారు. కులవివక్షకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేసిన గొప్పమానవతావాది అన్నారు. అప్పట్లోనే ఉన్నత చదువులు చదివి, సమాజాన్ని అన్నికోణాల్లో సూక్ష్మపరిశీలన చేశారన్నారు. కర్ణాటక సంగీతంలో ఆయన రచించిన కీర్తనలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి నిర్మలాజ్యోతి, రాష్ట్రకురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, పలువురు హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

## అర్ధనారీశ్వరుడిగా ఆదిదేవుడు



కదిరి, నవంబరు18(ఆంధ్రజ్యోతి): స్థానిక శివాలయంలో కార్తీక మాస మూడో సోమవారాన్ని పురస్కరించుకుని ఆది దేవుడైన శివుడు అర్ధనారీశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చాడు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి, కార్తీక దీపాలు వెలిగించారు.

# ఉన్మాదంపై ఉక్కుపాదం



- వైసీపీ సోషల్ సైకోలకు బిగుసుకున్న ఉచ్చు
- అసభ్యకర పోస్టులపై చర్యలు ప్రారంభం
- నిందితులను గుర్తిస్తూ 41ఏ నోటీసులు
- సైకో ముఠాల్లో వణుకు



పుట్టపర్తి, నవంబరు18 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్లు వైసీపీ సర్కారులో సైకో ముఠాలు సోషల్ మీడియా వేదికగా గిట్టని వారిపై అసభ్యకర పోస్టులు పెట్టి పైశాచిక ఆనందం పొందారు. సామాజిక మాధ్యమాల వేదికగా విషం కక్కాయి. అప్పట్లో వైసీపీ పెద్దల అండ చూసుకుని, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలపై తప్పుడు ప్రచారం చేశారు. మార్ఫింగ్ చిత్రాలు, అసభ్యకర దూషణలు, పోస్టులతో పేట్రేగిపోయారు. యూట్యూబ్ చానళ్లలో సైతం వైసీపీ ముఠాలు విషం చిమ్ముతూ అసభ్యకర పదజాలంతో కామెంట్లు పెడుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా సోషల్ సైకోల వికృత చేష్టలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సహా ప్రభుత్వంలోని కూటమి నేతలు, ప్రముఖులు, వారి కుటుంబ సభ్యులే లక్ష్యంగా దూషణలతో దాడి చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెడితే పోలీసులు 41ఏ నోటీసులిచ్చి పంపేస్తారన్న ధోరణి చాలామందిలో ఉంది. అలాంటి సైకోలపై ఉక్కుపాదం మోపేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన జిల్లాలోని వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టడంతోపాటు రిమాండ్‌కు తరలిస్తున్నారు. రెండ్రోజుల క్రితం అసభ్యకర, అనుచిత పోస్టులు పెట్టిన వారిపై కేసులు పెడితే తప్పేంటి అని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈనేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు పెట్టిన వారిలో కేసుల దడ మొదలైంది.

### సైకోల్లో టెన్షన్

సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పదజాలం, చిత్రాలతో చెలరేగిన వారిపై కేసులు నమోదవుతున్నాయి. ఇటీవల జిల్లాలో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై నాలుగు కేసులు నమోదయ్యాయి. రొద్దం మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన బాలాజీ రెడ్డి, బెళుగుప్ప మండలం నక్కలపల్లికి చెందిన సంజీవరెడ్డిపై జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. కదిరి మండలం వీరచిన్నయ్యగారిపల్లికి చెందిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త అమర్‌నాథ్‌రెడ్డిపై విశాఖపట్నం పోలీసులు కేసు నమోదు చేసి, ఇంటికి నోటీసులు అతికించి విచారణకు రావాలని గడువు పెట్టారు. ఈనెల 17న బాపట్ల పోలీసులు సైతం ఇంటికి నోటీసు అతికించి వెళ్లారు. పోలీసులు అరెస్టు చేస్తారని భావించి అమర్‌నాథ్ రెడ్డి పరారీలో ఉన్నాడు. హిందూపురంలో వైసీపీ యువజన విభాగ అధ్యక్షుడు వాల్మీకి లోకేశ్‌కు విచారణకు రావాలని పోలీసులు 41ఏ నోటీసు ఇచ్చారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో టీడీపీ నేతలపై అసభ్యకర పదజాలంతో రెచ్చిపోయారు. గత ఐదేళ్లు సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ చానళ్లలో పోస్టులు పెట్టేందుకు యువతకు వలవేశారు. వైసీపీ ముఠాలు విషం చిమ్ముతూ కూటమి నేతల కుటుంబ సభ్యులపై అభ్యంతరకర పోస్టులు పెట్టాయి. ఇప్పటికే వైసీపీ ప్రాయోజిత ముఠాలు వ్యక్తిగతంగా, యూట్యూబ్ చానళ్ల నడుపుతూ ఆ పార్టీకి అనుకూలంగా టీడీపీ, జనసేన, బీజేపీ అగ్రనేతలకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నాయి. వారి వివరాలను సోషల్ మీడియా నిర్వాహకుల ద్వారా సేకరిస్తున్నారు. ఇప్పటికే ఇలాంటి కేసుల్లో ఇరుక్కున్న వైసీపీ కార్యకర్తలైతే రెండో విడతలో వ్యక్తిగతంగా వాట్సాప్, న్యూస్ వైబ్‌సైట్లు వివిధ యూట్యూబ్ చానల్స్ నిర్వహిస్తున్నదెవరో సమాచారం సేకరించి, వీరందరినీ 41ఏ నోటీసులు ఇచ్చి, విచారణకు పిలవనున్నారు. దీంతో వైసీపీ సైకోలను కేసుల భయం వెంటాడుతోంది.

### అసభ్యకర పోస్టులు పెడితే కేసులే..

డబ్బుకు ప్రలోభపడో.. తాయితాలకు ఆశపడో చట్ట విరుద్ధమైన పనులు చేసే కేసుల్లో ఇరుక్కుంటారని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఎవరో చెప్పారనో.. డబ్బు ఆశ చూపించారనో.. ఎదుటవారిని అసభ్యకర పదజాలంతో దూషిస్తూ వారి కుటుంబ సభ్యులను అవమానిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినా.. లైక్‌లు కొట్టినా.. ఫార్వార్డ్ చేసినా.. అంతే సంగతులు. పోలీసు యంత్రాంగం చట్టపరమైన చర్యలు తీసుకుంటోంది. అసభ్య పదజాలంతో పోస్టులు రూపొందించి, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడం తీవ్ర నేరాల కిందకు వస్తుంది. దారుణమైన మార్ఫింగ్ చిత్రాలు, వీడియోలు రూపొందించి, వ్యాప్తి చేసినా కేసులు ఎదుర్కోవాల్సిందే. ఎవరైనా మొబైల్ ఫోన్‌కు జుగుప్సాకరమైన పోస్టులు, వీడియోలు, చిత్రాలు పంపితే సమీప పోలీసు స్టేషన్‌కు వెళ్లి వారి సూచన మేరకు తొలగించాలి. ఇలాంటి సమాచార వ్యాప్తికి వాట్సాప్ గ్రూపుల అడ్మిన్లే బాధ్యులవుతారు. విద్వేషపూర్వక సమాచార మార్పిడి విషయంలో భాగస్వాములు కాకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. పదే పదే తప్పుడు పోస్టులు పెడితే రౌడీషీట్, సస్పెక్ట్ షీట్, సైబర్ బుల్లిష్ షీట్ తెరుస్తారు. వీటిని ఉపసంహరించుకోవడం అంత సులువు కాదు. ఒకసారి కేసు నమోదైతే ఆ వ్యక్తిపై నిఘా ఉంటుంది. నేరం రుజువైతే జైలు శిక్షతోపాటు జరిమానా విధించే అవకాశం ఉంది.

### భారతీయ న్యాయసంహిత( బీఎన్ఎస్) ఐటీ సైబర్ నేరాల చట్టాలు ఏం చెబుతున్నాయంటే..

- అసభ్యకర పోస్టులు రూపొందించి పెడితే 67ఏ ఆఫ్ ఐటీ యాక్టు కింద కేసు కడతారు. ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా.
- ఫేక్, మార్ఫింగ్ చిత్రాలు, వీడియోలు వ్యాప్తి చేసి అవతలి వారి వ్యక్తిత్వ హననానికి పాల్పడితే 67 ఆఫ్ ఐటీ యాక్టు కింద కేసు. నేరం రుజువైతే మూడేళ్ల జైలు, రూ.5లక్షల జరిమానా.
- ప్రముఖ వ్యక్తుల పేర్లతో పోస్టులు పెటి వ్యాప్తి చేస్తే 66డీ ఆఫ్ ఐటీ యాక్టు కేసు, మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా రూ. లక్ష.
- జగుప్సాకర చిత్రాలు, వీడియోలు ఆన్‌లైన్‌లో వ్యాప్తి చేస్తే ఎలక్ట్రానిక్స్ ఎవిడెన్స్‌గా పరిగణించి డీఎన్ఎస్ చట్టంలోని 353(2) సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారు.
- సమాజంలో సంఘాలు, సమూహాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే బీఎన్ఎస్ చట్టంలోని 356(2) సెక్షన్ కింద పరువు నష్టం కేసులు కడతారు.

### అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కఠనంగా వ్యవహరిస్తాం: రత్న, ఎస్పీ

సామాజిక మాధ్యమాల వేదికగా అవాస్తవాలు ప్రచారం చేసినా, అసభ్యకర పోస్టులు పెట్టినా అంటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చే విధంగా మతపరమైన, సున్నిత అంశాల్లో అవాస్తవాలు ప్రచారం చేసినా వ్యక్తిగత పేరుపైన ఫొటోలు మార్ఫింగ్ చేసినా, ఎదుటివారి వ్యక్తిత్వ హననానికి పాల్పడినా కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం. చట్టవ్యతిరేక కలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవ్. సోషల్ మీడియాలో అవాస్తవాల వ్యాప్తి ఫార్వర్డ్ చేసే వారిపై నిఘా ఉంచాం. అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై సైబర్ సెల్ సోషల్ మీడియా విభాగం ప్రత్యేక నిఘా పెట్టింది

# శాఖల్లో జోష్..

- గత ఐదేళ్లు నిర్వేదం
- నిధుల్లేక నిట్టూర్పు
- కూటమి పాలనలో వెల్లువలా నిధులు
- పంచాయతీరాజ్ శాఖలో సందడి
- గుంతలు పూడ్చే పనిలో ఆర్అండ్‌బీ
- త్వరలో మున్సిపాలిటీల వంతు


హిందూపురంలో రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం (ఫైల్)

హిందూపురం, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ శాఖల్లో నిర్వేదం నెలకొంది. పలుశాఖలను నిస్తేజం ఆవరించింది. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు నిధులు కేటాయించక ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. అభివృద్ధి మచ్చుకైనా కనిపించేది కాదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొన్ని శాఖలకు పూర్వవైభవం వచ్చేలా కనబడుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గత ఐదేళ్లలో రూపాయి కూడా నిధులివ్వకపోవడంతో అభివృద్ధి జాడ కనబడకుండా పోయింది. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన మూడు నెలల్లోనే ఉపాధి హామీ పథకం కింద పల్లెల్లో రోడ్లు, డ్రైనేజీలకు నిధులు మంజూరు చేశారు. దీంతో ఆయాశాఖల్లో నెలకొన్న నిర్వేదం తొలగిపోయింది.

### పంచాయతీరాజ్‌లో జోష్

వైసీపీ పాలనలో పంచాయతీరాజ్‌ను విచ్ఛిన్నం చేశారు. సర్పంచ్‌లను దిష్టిబొమ్మల్లా తయారు చేశారు. పైసా కూడా నిధులివ్వలేదు. దీంతో అభివృద్ధి పనులు చేయలేక ఓట్లేసిన ప్రజలకు సర్పంచ్‌లు మొహం చూపలేకపోయారు. ఆఖరుకు వీధి లైట్లు వేసేందుకు, కొళాయి విరిగితే మరమ్మతులు చేయించడానికి కూడా డబ్బుల్లేని స్థాయిలో పంచాయతీలను భ్రష్టు పట్టించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పంచాయతీలకు పెద్దపీట వేశారు. వచ్చిన మూడు నెలల్లోనే నియోజకవర్గానికి రూ.20నుంచి రూ.30కోట్ల నిధులు మంజూరు చేశారు. దీంతో ఆ శాఖ పూర్వవైభవం సంతరించుకుంది. ఇప్పుడు ఇచ్చిన నిధులకు సంబంధించి పనులు త్వరితగతిన పూర్తిచేస్తే జనవరి నాటికి అదనంగా రూ.15 కోట్ల నుంచి రూ.20కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కేంద్రం నుంచి వచ్చే నిధులు, పంచాయతీలకు చెల్లించే పన్నులు, భూములకు సంబంధించి పంచాయతీ, పన్నులు ఒక్కొక్కటిగా విడుదలవుతున్నాయి. ఇవన్నీ పంచాయతీలకు చేరితే పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుంది.

### రోడ్డు మరమ్మతులకు..

2019 నుంచి 2024 వరకు ఆర్అండ్‌బీలో నిశ్శబ్దం రాజ్యమేలిందని చెప్పవచ్చు. వైసీపీ హయాంలో ఆర్అండ్‌బీ రహదారుల్లో మోకాలిలోతు గుంతలు ఉన్నా.. పూడ్చకుండా వదిలేశారు. రోడ్డు మరమ్మతులకు సైతం ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. కూటమి వచ్చాక ఆర్అండ్‌బీ రహదార్లలో గుంతలు పూడ్చడానికి నిధులు మంజూరు చేసింది. వారం రోజులుగా ఆర్అండ్‌బీ అధికారులు గుంతలు పూడ్చే పనిలో నిమగ్నమయ్యారు. త్వరలో ఆర్అండ్‌బీ శాఖకు నూతన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

### త్వరలో పురపాలికలకు..

పన్నులు సక్రమంగా చెల్లించే మున్సిపాలిటీల్లో సైతం గత ఐదేళ్లలో ఒక్క రోడ్డు, మురుగుకాలువ నిర్మించిన దాఖలాల్లేవు. కూటమి అధికారం చేపట్టాక ప్రతి మున్సిపాలిటీ నుంచి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. త్వరలోనే నిధులు దండిగా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే హిందూపురానికి సంబంధించి రోడ్లు, డ్రైనేజీల కోసం ఫైనాన్స్‌కార్యదర్శి క్లియరెన్స్ ఇచ్చారు. దశాబ్దాల క్రితం హిందూపురంలో ఏర్పాటు చేసిన పైప్‌లైన్ తొలగించి, దానిస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసేందుకు రూ.120కోట్ల నిధులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. నెలలోపే వీటికి సంబంధించి టెండర్ ప్రక్రియ కూడా ప్రారంభంకానుంది. దీంతోపాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.450కోట్లు నిధులు కావాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కోరిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు.. కేంద్రం నిధులు కలుపుకుని మంజూరుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ నిధులు కూడా త్వరలోనే వచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. దీంతో పలుశాఖల అధికారుల్లో ఉత్సాహం నెలకొంది. ఏదిఏమైనా గత ఐదేళ్ల వైసీపీ పాలనలో స్తబ్ధుగా ఉన్న శాఖలు కళకళలాడే రోజులు వచ్చాయి.

## పది పరీక్షల ఫీజు చెల్లింపు గడువు పొడిగింపు

కొత్తచెరువు, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలు-2025 ఫీజు చెల్లింపు గడువును ఈనెల 26వ తేదీ వరకూ పొడిగించినట్టు డీఈఓ కిష్టప్ప సోమవారం ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం లేకుండా ఈనెల 26 వరకూ, రూ. 50 అపరాధ రుసుంతో ఈనెల 27 నుంచి డిసెంబరు 2 వరకూ, రూ.200 అపరాధ రుసుంతో డిసెంబరు 3 నుంచి 9 వరకూ, రూ.500 అపరాధ రుసుంతో డిసెంబరు 10 నుంచి 16 తేదీ వరకూ ఫీజు చెల్లించవచ్చునన్నారు. నామినల్ రోల్స్ సైతం ఆన్‌లైన్‌లో నిర్ణీత తేదీల్లో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశ గడువు..

కొత్తచెరువు, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): 2024-25 విద్యాసంవత్సరానికి సబంధించి సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) ప్రవేశ గడువును ఈనెల 25వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించిందని డీఈఓ కిష్టప్ప సోమవారం ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్ చేరే విద్యార్థులు www.aposs.ap.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి అప్లికేషన్‌ను అప్‌లోడ్ చేసి ప్రవేశం పొందాలని డీఈఓ సూచించారు.

# విద్యార్థి మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- ఎస్పీకి విద్యార్థి సంఘాల ఫిర్యాదు


ఎస్పీకి ఫిర్యాదు అందజేస్తున్న విద్యార్థి నేతలు

పుట్టపర్తి రూరల్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థి ప్రేమ్‌సాయి మృతిపై విచారణ చేపట్టి, దోషులను కఠినంగా శిక్షించాలనీ, కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు.. ఎస్పీ రత్నకు సోమవారం ఫిర్యాదు చేశారు. అంతకుమునుపు కళాశాల యాజమాన్య నిర్లక్ష్య వైఖరి మూలంగానే ప్రేమ్‌సాయి మృతిచెందాడంటూ కళాశాల గేట్ ముందు విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా చేపట్టారు. ఎస్పీకి ఫిర్యాదుచేసిన అనంతరం వారు మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ రెండో సంవత్సరం విద్యార్థి ప్రేమ్‌సాయిపై తోటి విద్యార్థులు దాడి చేయడంతో మృతిచెందాడన్నారు. సంబంధిత సంస్కృతి కళాశాల యాజమాన్యం.. విద్యార్థి గాయాలతో ఉన్నపుడు కనీసం హాస్పిటల్‌కు కూడా తీసుకెళ్లలేదన్నారు. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే విద్యార్థి మరణించాడని ఆరోపించారు. దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ నరసింహ, ఏఐఎస్ఓ రాష్ట్ర కన్వీనర్ నిరంజన్, ఎస్ఎఫ్‌యూఐ గణేష్, ఏపీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శివ పాల్గొన్నారు.

## చెరువుకు గండి


ఎక్స్‌కవేటర్‌తో గండిని పూడ్చివేస్తున్న దృశ్యం, గండి పడి వృథా అవుతున్న నీరు (ఇన్‌సెట్‌లో..)

గాండ్లపెంట మండలం వంకపల్లి సమీపంలో ఉన్న మడుగువారిగొంది చెరువుకు గండిపడింది. సోమవారం గమనించిన ఆయకట్టు రైతులు.. అధికారులకు సమాచారం అందించారు. తహసీల్దార్ బాబూరావు, నీటిపారుదల శాఖ జేఈ అరుణ పరిశీలించారు. గ్రామస్థుల సహకారంతో ఎక్స్‌కవేటర్లతో చెరువు మరువ వద్ద రాళ్లు, మట్టి, బోద వేసి గండి పూడ్చి వేశారు. ఐదునెలల క్రితమే చెరువు నిండింది. చెరువు కట్టపై ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. గత ఐదేళ్లు మరమ్మతులను పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు చెరువు కట్టపై చెట్లు తొలగించాలని రైతులు కోరుతున్నారు.

- గాండ్లపెంట, ఆంధ్రజ్యోతి

## న్యూస్ బాక్స్

### చట్టాలపై అవగాహన ఉండాలి

● డీఎల్ఎస్ఏ కార్యదర్శి శివప్రసాద్




మాట్లాడుతున్న శివప్రసాద్ యాదవ్

అనంతపురం క్రైం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): చట్టాలపై అవగాహన కలి గి ఉంటే సమస్యలను పరిష్కరించుకోవడం సులభమవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి శివప్రసాద్‌యాదవ్ అన్నారు. సోమవారం న్యాయసేవాసదన్ హాల్‌లో అసంఘటిత కార్మికులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఏ అధికారి లేదా యజమాని నుంచైనా ఇబ్బందులు ఎదురైతే చట్టపరిధిలో పరిష్కరించుకోవడానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించవచ్చన్నారు. అసంఘటిత కార్మికులకు వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు సుజాత, ప్రతాప్‌నాయుడు, న్యాయవాది హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఐటీఐ విద్యార్థులకు జాబ్‌మేళా

అనంతపురం సెంట్రల్, నవంబరు18 (ఆంధ్రజ్యోతి): ఐటీఐ పూర్తిచేసిన విద్యార్థులకు జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు అనంతపురం ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ రామమూర్తి సోమవారం తెలిపారు. ఇన్‌స్టాలేషన్ ఆఫ్ స్మార్ట్ మీటర్స్ ఉద్యోగాల కోసం 20న కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు ఆసక్తిగల విద్యార్థులు హాజరు కావాలని కోరారు. పదో తరగతి, ఐటీఐ మార్కుల జాబితాలతో పాటు ఆధార్, పాన్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పాస్‌ఫొటోలు వెంట తీసుకురావాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12వేల వేతనం, అదనంగా టీఏ, డీఏ చెల్లిస్తారని తెలిపారు.

### పంచాయతీలకు రూ. 35.013 కోట్లు

అనంతపురం న్యూటౌన్, నవంబరు18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పంచాయతీలకు 2024-25 సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు తొలివిడతగా రూ.35.013 కోట్లు కేటాయించినట్లు డీపీఓ నాగరాజునాయుడు తెలిపారు. ఇందులో బేసిక్ గ్రాంటుకు సంబంధించి రూ.14 కోట్లు విడుదలయ్యాయన్నారు. ఇందులో 25 శాతం ఈఈఎస్ఎల్‌కు, 25 శాతం పెండింగ్ విద్యుత్ బిల్లుల చెల్లింపునకు వినియోగించేలా ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. టైడ్ గ్రాంట్స్‌కు సంబంధించి రూ.21 కోట్లను పారిశుధ్య నిర్వహణ క్లాప్‌మిత్రాలకు వేతన బకాయిలు చెల్లించేలా సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారి చేసినట్లు డీపీఓ తెలిపారు.

### విస్తృతంగా 'ఉపాధి' కల్పించాలి

అనంతపురంటౌన్, నవంబరు18 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పథకం ద్వారా కూలీలకు విస్తృతంగా పనులు కల్పించాలని కలెక్టరు వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన ఉపాధి పనులపై సమీక్షించారు. జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఏపీడీలు ఏపీఎంలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కలెక్టరు మాట్లాడుతూ ఉపాధి పథకం కింద నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. కూలీల సంఖ్యను పెంచి లేబర్ బడ్జెట్‌లో కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. వజ్రకరూరు, కూడేరు మండలాలలో కూలీల సంఖ్య మరింతపెంచాలన్నారు. జిల్లాలో మండలాల వారీగా ఎక్కడెక్కడ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయో వాటి వివరాలుపక్కాగా పంపాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సీసీరోడ్ల నిర్మాణాలు, బీటీ రోడ్లు, డ్రైనేజ్‌లు పూర్తిచేయాలన్నారు. ప్లాంటేషన్ కూడా వారంలో పూర్తి కావాలన్నారు. మండలాలవారీగా జరుగుతున్న పనుల వివరాలు పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ సలీంబాషా, హార్టికల్చర్ డీడీనరసింహారావు, హౌసింగ్ పీడీ శైలజ, ఏపీడీ శైలజ, ఆర్‌డబ్ల్యుఎస్, పీఆర్‌శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కంటైనర్ వాహనం బోల్తా

చెన్నేకొత్తపల్లి, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం శివారు వై జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున ఓ కంటైనర్ వాహనం బోల్తా పడింది. తమిళనాడు రాష్ట్రం సేలం నుంచి ఢిల్లీకి వెళ్తున్న కంటైనర్ చెన్నేకొత్తపల్లి సమీపానికి రాగానే అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న ఇద్దరు డ్రైవర్లు సురక్షింతగా బయటపడ్డారు. ఎస్ఐ సత్యనారాయణ సిబ్బందితో ప్రమాదస్థలానికి వెళ్లి రోడ్డుకు అడ్డంగా పడిన వాహనాన్ని తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.



జాతీయ రహదారిపై బోల్తాపడిన కంటైనర్



సభలో ప్రసంగిస్తున్న మంత్రి సవిత, వేదికపై ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు, టీడీపీ, సీపీఐ, బీసీ సంఘాల నాయకులు

# వివక్షకు వ్యతిరేకంగా..

(5వ పేజీ తరువాయి)

ఎంపీ స్థానాలను బీసీలకు కేటాయించారని అన్నారు. తనకు మంత్రిగా అవకాశం కల్పించారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కనకదాస జయంత్యుత్సవాలు నిర్వహించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో వేడుకలకు రూ.12.50 లక్షలు చొప్పున నిధులను ముఖ్యమంత్రి కేటాయించారని అన్నారు. భక్త కనకదాస ఊరూరా తిరుగుతూ తన కీర్తనల చేత ప్రజలను చైతన్యపరిచారని అన్నారు. సంఘటితగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని చాటారని అన్నారు. కనకదాస కురుబ కులంలో జన్మించడం గర్వకారణమని అన్నారు. బీసీలు టీడీపీ పార్టీ బ్యాక్‌బోన్ అని సీఎం చెప్పారని, ప్రతి బీసీ వ్యాపారవేత్త కావాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని సూచించారు. కురుబలు షీప్ ఫామ్ పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నారని, వారికి రూ.50 లక్షల వరకూ రుణాలు ప్రతి యూనిట్‌కి ఇస్తామని తెలిపారు. యూనిట్‌కి రూ.5 లక్షల నుంచి రూ.కోటి వరకూ రుణం బీసీ సంక్షేమశాఖ తరుపున ఇచ్చే అవకాశం ఉందని అన్నారు. అందులో 10 శాతం లబ్ధిదారుని వాటా, 40 శాతం సబ్సిడీ, 50 శాతం బ్యాంకు రుణం వస్తుందని అన్నారు. గతంలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లకు నిధులు లేకుండా ఉత్సవ విగ్రహాలుగా మారయని అన్నారు. ప్రస్తుతం కార్పొరేషన్లకు రూ.1000 కోట్ల వరకూ నిధులు ఇచ్చామని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక డీఎస్సీని విడుదల చేశామని, అభ్యర్థులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. టీటీడీలో బోర్డు మెంబర్‌గా కురుబలకు వచ్చే దశలో అవకాశం ఇస్తామని అన్నారు.



కనకదాస విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్




గొరవయ్యల నృత్య ప్రదర్శన

### ● సంతోషకరం: కలెక్టర్



భక్త కనకదాస జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలను జిల్లాలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి టీజీ భరత్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు.

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కనకదాస జయంత్యుత్సవాలలో విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు, గొరవయ్యల సంప్రదాయ వేషధారణ, విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వేడుకలను విజయవంతం చేసిన కలెక్టర్‌కు మంత్రి శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి సత్కరించారు. కురుబ సంఘాల నాయకులు, టీడీపీ, బీసీ సంఘాల నాయకులను మంత్రి, ఎమ్మెల్యేలు ఘనంగా సత్కరించారు. వేడుకలలో బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పోలా భాస్కర్, కురబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, డైరెక్టర్ మల్లికార్జున, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, బీసీ సంక్షేమశాఖ డీడీ కుష్బూకొఠారీ, ఆర్డీఓ కేశవనాయుడు, డీటీడబ్ల్యూఓ రామాంజనేయులు, డీఆర్‌డీఏ పీడీ ఈశ్వరయ్య, అనంతపురం తహసీల్దారు హరికుమార్, జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ దక్షిణాది రాష్ట్రాల గౌరవ అధ్యక్షులు బాసినేని వెంగమేష్ చౌదరి, సీపీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్, టీడీపీ నాయకులు గంజే నాగరాజు, ఆవుల కృష్ణయ్య, కురబ నారాయణస్వామి, కురబ సంఘాల నాయకులు తుప్పటి ఈశ్వరయ్య, తగరకుంట కృష్ణమూర్తి, ఆంజనేయులు, గంగులకుంట రమణ, శీనయ్య, విఠల్‌గౌడ్, బాలాజీ, మల్లికార్జున, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి: గేయానంద్




మాట్లాడుతున్న గేయానంద్

అనంతపురంటౌన్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్యం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న ఆశాకార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టరు గేయానంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగభద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవుల జీఓలు ఇవ్వాలని, ఉద్యోగ విరమణ వయసు 62ఏళ్లకు పెంచాలని, రాజకీయనేతలు, అధికారుల వేధింపులు ఆపాలని, ఖాళీగా ఉన్న ఆశాపోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఆశాల ఆందోళనకు గేయానంద్, సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి నాగేంద్రకుమార్ మద్దతు పలికారు. వారు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్యపరిరక్షణకు ఆశాలు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అయినా కనీసవేతనాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి ఆశాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రీవెన్స్‌లో జేసీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గోపాల్, రామాంజనేయులు, బాలరంగయ్య, ఆశాలు మాలతి, నాగమణి, అక్కమ్మ, భాగ్యమ్మ, హుస్సేన్, అంబికా, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## కామిరెడ్డిపల్లికి స్కెచ్..?

● జడ్పీ వైస్ చైర్మన్ ఇంటి ప్రహరీకి కరెంటు

● ఫెన్సింగ్ నుంచి 33 కేవీ లైన్ వరకూ వైర్లు

ధర్మవరం రూరల్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలం కామిరెడ్డిపల్లి గ్రామంలో ఉమ్మడి అనంతపురం జడ్పీ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి ఇంటి ప్రహరీకి, ఆవరణంలో ఉన్న పశువుల దొడ్డికి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌కు గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే ప్రయత్నం చేశారు. తద్వారా ఆ ఇంట్లో ఉండేవారికి ముప్పు తలపెట్టే ప్రయత్నం చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి ఇంటి చుట్టూ ఉన్న ఫెన్సింగ్, పశువులదొడ్డి ఫెన్సింగ్ తీగలకు విద్యుత్ వైర్లను అమర్చారు. వాటిని 50 అడుగుల దూరంలో ఉన్న 33 కేవీ విద్యుత్ స్తంభం వరకూ పరిచారు. విద్యుత్ స్తంభానికి ఉన్న ఫైబర్ నెట్ వైర్ వరకు ఈ తీగలను లాగారు. గ్రామానికి చెందిన వీరారెడ్డి సోమవారం ఉదయం బహిర్భూమికి వెళ్లుతుండగా కాలికి విద్యుత్ తీగ తగలడంతో అనుమానంతో పరిశీలించాడు. దీంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఆ సమయంలో బెంగుళూరులో ఉన్న కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి.. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా పోలీసులకు తెలియజేశారు. రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది, ఇంటెలిజెంట్స్ పోలీసులు గ్రామానికి వెళ్లి సుధాకర్‌రెడ్డి ఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఎక్కడ నుంచి విద్యుత్ వైర్ తెచ్చారు, ఎవరు, ఎలా అమర్చారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం సాయంత్రానికి సుధాకర్‌రెడ్డి స్వగ్రామానికి చేరుకుఅన్నరు. ప్రతిరోజూ పశువులను దొడ్డిలో కట్టేసేందుకు వెళుతుంటామని, ఆ సమయంలో తనకు ప్రమాదం తలపెట్టాలని చూశారని సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ ఘటనపై సుధాకర్‌రెడ్డి సోదరుడు రవీంద్రారెడ్డి ధర్మవరం రూరల్ పోలీసులకు సోమవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు.



ఫెన్సింగ్‌కు కరెంటు తీగ

### మునిసిపల్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సస్పెన్షన్

గుంతకల్లు, నవంబరు18(ఆంధ్రజ్యోతి): అక్రమంగా కొళాయి కనెక్షన్లను ఇచ్చారన్న కారణంగా మున్సిపల్ ఉద్యోగులు కే ఈరన్న, సోమశేఖర్ రెడ్డిపై గుంతకల్లు మునిసిపల్ కమిషనరు సస్పెన్షన్ వేటు వేశారు. ఈ మేరకు మునిసిపల్ కమిషనరు నయ్యాం అహ్మద్ ఆదివారం సస్పెన్షన్ ఉత్తర్వులిచ్చారు. ఇంజనీరింగ్ శాఖ శాశ్వత ఉద్యోగి ఈరన్న, తాత్కాలిక ఉద్యోగి సోమశేఖర్ రెడ్డి పట్టణంలోని కొనకొండ్ల రైల్వే గేటు వద్ద ఉన్న ఆర్టీటీ కాలనీలో కొందరికి అక్రమంగా కొళాయి కనెక్షన్లను ఇచ్చినట్లు మునిపల్ అధికారులకు ఫిర్యాదులందాయి. దీంతో మునిసిపల్ కమిషనరు విచారణకు ఎంఈని ఆదేశించారు. విచారణలో ఈ ఇద్దరు ఉద్యోగులు ఒక్క ఆదివారమే అక్రమంగా ఐదు కొళాయి కనెక్షన్లను ఇచ్చారని తేలింది. అలాగే కొళాయి అక్రమ కనెక్షన్ల కోసం రోడ్డును కూడా ఎక్స్‌కవేటర్‌తో ఇష్టానుసారంగా తవ్వేసినట్లు విచారణలో తేలిందని కమిషనర్ వెల్లడించారు. అందుకే వారిద్దరిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు పేర్కొన్నారు.

### ప్రతి అర్జీకీ పరిష్కారం చూపాలి: జేసీ

అనంతపురంటౌన్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): వివిధ సమస్యలపై వచ్చిన ప్రతి బాధితుడి అర్జీని పరిశీలించి, పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టరు శివనారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీతో పాటు డీఆర్ఓ మలోల ఇతర అధికారులు ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. జిల్లావ్యాప్తంగా 321మంది తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు వినతులు అందజేసినట్లు జేసీ తెలిపారు. గ్రీవెన్స్ అనంతరం జాయింట్ కలెక్టరు ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ ప్రతిఫిర్యాదును బాధ్యతగా తీసుకొని వాటికి పరిష్కారం చూపాలన్నారు. అర్జీ ఇచ్చిన ఫిర్యాదుదారుడితో మాట్లాడి వారు సంతృప్తిపడేలా సమాధానం ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ అధికారుల నిర్లక్ష్యంతోనే హత్య

● కృష్ణమూర్తి హత్యోదంతంపై సందిరెడ్డి ఆగ్రహం

అనంతపురం సెంట్రల్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): బీజేపీ సీనియర్ కార్యకర్త కామిశెట్టి కృష్ణమూర్తి హత్యకు వైసీపీ ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు మండిపడ్డారు. రోడ్లు, భవనాల అతిథిగృహంలో బాధిత కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. కృష్ణమూర్తి హత్యకు దారితీసిన కారణాలను సందిరెడ్డి వివరించారు. బొమ్మనహాళ్ మండలం చంద్రగిరికి చెందిన కామిశెట్టి కృష్ణమూర్తికి అదే మండలం కురవహళ్లికి చెందిన వైసీపీ కార్యకర్త బోయ శ్రీనివాసులు పొలాన్ని అమ్మారని తెలిపారు. అనంతరం తిరగబడిన శ్రీనివాసులు తరచూ కృష్ణమూర్తితో గొడవలకు దిగేవాడన్నారు. గొడవలెందుకుని భావించిన కృష్ణమూర్తి ఆయనకొన్న పొలంలోనే కొన్ని సెంట్ల భూమిని శ్రీనివాసులకు తిరిగి అప్పగించారని తెలిపారు. అయినా 2021లో కృష్ణమూర్తిపై హత్యా యత్నం చేశారని వాపోయారు. సమస్యను పరిష్కరించాలని నిందితులపై కేసు నమోదుచేసి న్యాయం చేయాలని మూడు సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరిగారన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయిందన్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. చివరికి కృష్ణమూర్తి హతమయ్యాడని పేర్కొన్నారు. హత్యచేసిన బోయ శ్రీనివాసులు, సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ జగదీష్‌ను కలిసి ఫిర్యాదుచేశారు. కార్యక్రమంలో నాయకులు రత్నమయ్య, దేవిరెడ్డి లక్ష్మిదేవి, లలిత్‌కుమార్, అశోక్‌రెడ్డి, గోపాల్, సూర్యప్రకాష్, సోమయ్య, ఇలియాజ్, దిలీప్, రాజేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీ జగదీష్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న సందిరెడ్డి శ్రీనివాసులు

### ● కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం: అంబికా



సామాన్య కుటుంబంలో జన్మించి, కుల వివక్షకు వ్యతిరేకంగా భక్త కనకదాస పోరాడారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. సమాజంలో అందరూ సమానమని, అందరూ మంచి మిత్రులుగా మెలగాలని సూచించారు. కురుబలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిందని అన్నారు. ఇంతకు ముందు ఎవరూ అంతటి ప్రాధాన్యం కల్పించలేదని అన్నారు. కురుబ కనకదాస కళ్యాణ మండపం కోసం ఎంపీ నిధుల నుంచి రూ.20 లక్షలు కేటాయిస్తామని అన్నారు.

### ● మాట నిలబెట్టుకున్న చంద్రబాబు: బీకే



భక్త కనకదాస జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ఎన్నికలకు ముందు చంద్రబాబుని అడిగామని, అందుకు అంగీకరించారని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి అన్నారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు అధికారికంగా కనకదాస జయంతిని నిర్వహిస్తున్నారని అన్నారు. కురుబలు 20 సంవత్సరాల నుంచి ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతున్నారని అన్నారు. వారికి చదువు, సంస్కారం, పాలనలో భాగస్వామ్యం ఉందని అన్నారు. కనకదాసను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు.

### ● కురుబలకు అండ: పరిటాల సునీత



పరిటాల కుటుంబం మొదటి నుంచి కురుబలకు అండగా ఉంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కష్టకాలంలో కూడా కురుబలు తమ వెన్నంటే నడిచారని అన్నారు. ఒకప్పుడు పార్థసారథిని జడ్పీ చైర్మన్‌ని చేయడంతో పాటు ఎంతో మంది కురుబలకు స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించిన వ్యక్తి పరిటాల రవి అని గుర్తు చేశారు. ఆ రోజుల్లో రామచంద్రారెడ్డి లాంటి వారిని ఎన్టీఆర్ మంత్రిని చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కురుబలకు ప్రాధాన్యమిస్తూ, వారికి అండగా నిలిచారని అన్నారు. కురబలకు ప్రధానమైన వృత్తి గొర్రెల పెంపకమని, ఇటీవల గొర్రెలు వ్యాధుల బారిన పడి చనిపోతుండటంతో వారు నష్టపోతున్నారని అన్నారు. వారిలో అవగాహన పెంచి.. బీమా చేయించేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. రాప్తాడు నియోజకవర్గంలో కురుబలకు గొర్రెలు, మేకల యూనిట్లు, రుణాలు ఎక్కువగా ఇవ్వాలని కోరారు.

### ● కురుబలకు ప్రాధాన్యం: దగ్గుపాటి



ముఖ్యమంత్రి చంద్రబాబు కురుబలకు రాజకీయంగా ప్రాధాన్యం కల్పించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ అన్నారు. పెనుకొండకు ప్రాతినిధ్యం వహించిన సవితమ్మకు మంత్రి పదవి ఇచ్చారని, హిందూపురం ఎంపీగా పార్థసారథికి అవకాశం కల్పించారని అన్నారు. భక్త కనకదాస సామాన్యులకు అర్థమయ్యేలా రచనలు చేశారని అన్నారు. కృష్ణ భక్తుడిగా తన జీవితాన్ని దైవానికి అంకితం చేశారని అన్నారు. సమాజంలో వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. కురబలకు ఆరాధ్యదైవంగా ఆయన నిలిచారని కొనియాడారు.

### ● కురుబల పండుగ: అమిలినేని



కనకదాస రాష్ట్రస్థాయి జయంత్యుత్సవాలు కురుబలకు గొప్ప పండుగ అని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. జిల్లాలో కురుబలు చాలా మంది ఉన్నారని, వారికి చాలా సమస్యలు ఉన్నాయని అన్నారు. కేంద్రంలో కావాల్సినన్ని నిధులు ఉన్నాయని, ఉమ్మడి జిల్లాకు అవసరమైన నిధులను తీసుకురావాలని ఎంపీలను కోరారు. వచ్చే సంవత్సరం నిర్వహించే కనకదాస జయంతికి ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తామని అన్నారు. కళ్యాణదుర్గంలో కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రకాలుగా కురుబలకు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

## హంద్రీనీవా సామర్థ్యాన్ని పెంచాలి

● ఓపీడీఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు



మాట్లాడుతున్న శ్రీనివాసులు

గుంతకల్లుటౌన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 10 వేల క్యూసెక్కులకు పెంచాలని ఓపీడీఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం శ్రీనివాసులు అన్నా రు. స్థానిక సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1988లో ప్రారంభమైన ప్రాజెక్టు 35 ఏళ్లు గడిచినా పూర్తి కాకపోవడం దారుణమన్నారు. 2012-13లో మొదటి దశలో జీడిపల్లికి హంద్రీనీవా నీళ్లు వచ్చాయన్నారు. 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత రెండో దశలో కాలువ పనులు పూర్తి చేసి గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి రిజర్వాయర్లకు నీరు అందించారన్నారు. మూడేళ్ల కిందట హంద్రీనీవా కాలువలో 9 నెలలు నీరు ప్రవహించిందన్నారు. 40టీఎంసీలు నీరు వచ్చినా ఉమ్మడి జిల్లాలో కేవలం 160 చెరువులను అరకొరగా నింపారన్నారు. జీడిపల్లి నుంచి చిత్తూరు జిల్లా వరకు కాలువ వెడల్పు చేయాలన్నారు. హంద్రీనీవా కాలువ నుంచి పిల్లకాలువలు ఏర్పాటు చేసి రాయలసీమలోని 4జిల్లాల్లో 6,02,500ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు ఇవ్వాలన్నారు. హంద్రీనీవా కాలువ నిర్మాణానికి పూర్తి స్థాయిలో ప్రత్యేక బడ్జెట్‌ను ప్రభుత్వం విడుదల చేసి రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 2009లో ప్రారంభించిన హెచ్చెల్సీ ఆధునికీకరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. పీఏబీర్ ప్రాజెక్టులో 11 టీఎంసీలు నీరు నిల్వ ఉండేలా నిర్మాణాన్ని చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ సురేష్, సభ్యులు జిలాన్, సత్తార్, బాషా, నారాయణ, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణాలకు రూ.5లక్షలు ఇవ్వాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్



పంచాయతీ కార్యాలయ అధికారికి వినతిపత్రం ఇస్తున్న జాఫర్, సీపీఐ నాయకులు

అనంతపురంరూరల్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): పెరిగిన ధరల దృష్ట్యా పేదల గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు పేదలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో వారికి రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 3సెంట్లు ప్రకారం స్థలాలు ఇవ్వాలని మండలంలోని సోములదొడ్డి పంచాయతీ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జాఫర్‌తో పాటు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున హాజరై మాట్లాడారు. జగన్ ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సాయం ఏమాత్రం సరిపోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో దాటవేత ధోరణి అవలంభిస్తున్నారని విమర్శించారు. మండలంలోని కందుకూరు, కక్కలపల్లి కాలనీ, కృష్ణంరెడ్డిపల్లి, ఆకుతోటపల్లి, పూలకుంట, అక్కంపల్లి, రుద్రంపేట గ్రామాల్లోని సచివాలయాల్లో కూడా సీపీఐ నాయకులు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి శ్రీకాంత్, రూరల్ మండలం కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి నరేష్, నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా, రామయ్య, వరలక్ష్మి, జిల్లా సమితి సభ్యులు ఈశ్వరయ్య, శాంతి పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

## భారీ బందోబస్తు



రథోత్సవం వద్ద ఎస్పీ రత్న

పుట్టపర్తి రూరల్, నవంబరు 18(ఆంధ్ర జ్యోతి):: సత్యసాయిబాబా జయంత్యుత్స వాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రత్న తెలిపారు. వేడుకల తొలిరోజు సోమవారం ఉదయం 9 గంట లకు వేణుగోపాలస్వామి రథోత్సవం ప్రారంభమైంది. డీఎస్పీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు సీఐలు, ఎస్‌ఐలు, వందమంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. గోకులం నుంచి సత్యమ్మ గుడి వరకు వాహన రాకపోక లను నియంత్రించారు.

## టమోటా కిలో రూ. 30

అనంతపురం రూరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో టమోటా గరి ష్ఠంగా రూ. 30తో అమ్ముడు పోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు. మార్కెట్‌కు సోమ వారం 675 టన్నుల టమోటా దిగుబ డులు వచ్చాయన్నారు. కిలో సరాసరి ధర రూ. 23, కనిష్ఠ ధర రూ. 16 పలికినట్లు ఆయన తెలిపారు.

## చీనీ టన్ను రూ. 35వేలు

అనంతపురం రూరల్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ. 35,100 పలికినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి గోవిందు తెలిపారు. కనిష్ఠంగా రూ. 14వేలు, సరా సరి రూ. 24వేలుతో అమ్ముడుపోయినట్లు తెలిపారు. మార్కెట్‌కు మొత్తం 75 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

# మార్మోగిన సాయినామం..

సత్యసాయిబాబా జయంత్యుత్సవాలకు శ్రీకారం

వైభవంగా వేణుగోపాలస్వామి రథోత్సవం

తరలివచ్చిన దేశవిదేశీ భక్తులు

పులకించిన పుట్టపర్తి

పెద్దఎత్తున నారాయణసేవ

రెండేళ్లపాటు శతజయంతి ఉత్సవాలు: ఆర్జే రత్నాకర్



రథోత్సవంలో పాల్గొన భక్తులు



డోలు కొడుతున్న భక్తులు



కీలుగుర్రాలు..

పుట్టపర్తి, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): సాయినామం మార్మోగింది.. ఆధ్యాత్మిక పట్టణం పులకిం చిపోయింది. దేశవిదేశాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు సాయినామాన్ని స్మరిస్తూ భక్తి పార వశ్యం పొందారు. సత్యసాయి బాబా 99వ జయంత్యుత్స వాలకు సోమవారం పుట్టపర్తిలో శ్రీకారం చుట్టారు. తొలి రోజు శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం పట్టణ వీధుల్లో అంగరంగ వైభవంగా సాగింది. ఉదయం 9 గంటలకు పెదవెంకమరాజు కల్యాణమంటపంలో వేణుగోపాల స్వామి రథాన్ని ప్రత్యేకంగా అలంకరించి, మంగళవాయి ద్యాలతో ప్రశాంతి నిలయం గోపురం వద్దకు తీసుకొ చ్చారు. సాయి కల్వంత్ మందిరంలో వేదపండితులు శ్రీవేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వ హించారు. సీతారాములు కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహాన్ని తీసుకు రాగా, సీతారాముల పల్లకిని సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రశాంతి మందిరం గోపురం వద్దకు తీసు కొచ్చారు. స్వామి ఉత్సవవిగ్రహాన్ని రథంలో కొలువుదీ ర్చారు. ఆర్జే రత్నాకర్ పూజలు చేసి, రథోత్సవాన్ని ప్రారం భించారు. సీతారాముల పల్లకి, విద్యార్థుల వేదపఠనం, భక్తుల సాయినామస్మరణ, కోలాటం, చెక్కభజన, కీలుగు ర్రాలు, గొరవయ్యలు, డోలు, మంగళవాయిద్యాలు ముందువైపున సాగగా.. స్వామి రథం కదిలింది. ఎత్తైన భవనాల పైనుంచి రథోత్సవంపైకి భక్తులు పూల వాన కురిపించారు. దేశవిదేశాల నుంచి వచ్చిన భక్తులతో పురవీధులు కిక్కిరిశాయి. సత్యసాయి భజనలతో పట్టణ వీధులు పులకించాయి. చిన్నారులు వివిధ దేవతల వేష ధారణలు, కోలాటాలతో సందడి చేశారు. గురవయ్యలు గిరగిర నృత్యం, చెక్కభజనలు, కీలుగుర్రాలు, డోలు



సీతారాముల పల్లకిని మోస్తున్న రత్నాకర్, మాజీ మంత్రి పల్లె

వాయిద్యాలతో సందడి చేశారు. పెద వెంకమరాజు కల్యాణమండపం రథోత్సవం సాగింది. అక్కడ రత్నాకర్ మంగళ హారతితో రథోత్సవాన్ని ముగించారు.

### రెండేళ్లపాటు శతజయంత్యుత్సవాలు

శ్రీసత్యసాయి 99వ జయంతి ఉత్సవాలు ముగింపు నాటి నుంచి శత జయంత్యుత్సవాలను రెండేళ్లపాటు నిర్వహిం చనున్నట్లు ఆర్జే రత్నాకర్ తెలిపారు. ఈనెల 23న సత్య సాయి జయంతి వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఆ రోజు నుంచే రెండేళ్లపాటు 2026 నవంబరు 23 వరకు సత్య సాయి శత జయంతి వేడుకలు నిర్వహించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్నారు. ప్రపంచ సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. వంద దేశాలకుపైగా భక్తులు పాల్గొంటారన్నారు. సత్యసాయి చేపట్టిన సేవా కార్యక్రమా లను మరింత భక్తితో కొనసాగిస్తామన్నారు.

### భక్తులకు నారాయణసేవ

సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు నారాయణసేవ అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆర్జే రత్నాకర్ నారాయణ సేవను ప్రారంభిం చారు. 22 కౌంటర్లలో నారాయణ సేవను అందిస్తు న్నారు. ఈనెల 24 వరకు వారం రోజులపాటు భక్తు లకు అన్నదానం చేయనున్నారు.



నారాయణసేవ చేస్తున్న రత్నాకర్

### భక్తిశ్రద్ధలతో సత్యసాయి సత్యనారాయణ వ్రతం

సాయికుల్వంత్ మందిరంలో శ్రీసత్యసాయి సత్యనారా యణ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండి తులు సత్యనారాయణ వ్రతం నిర్వహించగా, 2500 మంది భక్తులు వ్రతపూజలో పాల్గొన్నారు. రెండు గంటలపాటు వ్రతాన్ని భక్తితో నిర్వహించారు.

### అలరించిన సంగీత కచేరి

సాయంత్రం సాయికుల్వంత్ సభా మండపంలో డాక్టర్ ఓఎస్ అరుణ్ బృందం సంగీత కచేరి నిర్వహించింది. గంటపాటు వాయిద్య గానంతో భక్తులను మైమరపింప జేశారు. జయంతి వేడుకల్లో పాల్గొనే భక్తుల కోసం సత్య సాయి గ్లోబల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు. ఈనెల 25 వరకు వివిధ జబ్బులకు సంబంధించి వైద్యం అందిస్తున్నారు.

### నేడు మహిళా దినోత్సవం

ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్‌లో మంగళ వారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహి స్తారు. మహిళా దినోత్సవంలో పాల్గొనడానికి దేశవిదే శాలకు చెందిన మహిళా ప్రతినిధులు ప్రశాంతి నిలయం చేరుకున్నారు.



శ్రీసత్యసాయి సత్య నారాయణ వ్రతాన్ని నిర్వహిస్తున్న పండితులు

# చట్ట సభలో సిద్దేశ్వరం

శాసన మండలిలో గళమెత్తిన కర్నూలు, కడప ప్రజాప్రతినిధులు

అలుగుపై పరిశీలించి, చేపడుతాం : మంత్రి నిమ్మల రామానాయుడు

ఇది సాధ్యమే: 2011లో ఐదుగురు నిపుణుల కమిటీ నివేదిక

కరువుసీమ నీటి కష్టాలు తీర్చే అలుగు

సిద్దేశ్వరం సీమ రైతుల సెంటిమెంట్

కర్నూలు, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): సిద్దేశ్వరం అలుగు.. రాయలసీమ వెలుగు అనే నినాదంతో ప్రజా ఉద్యమంగా మారిన నీటిపారుదల సమస్య మీద ఎట్టకేలకు విధాన సభలో సోమవారం వాడివేడి చర్చ జరిగింది. కడప జిల్లాకు చెందిన రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండీ ఫరూక్ సిద్దేశ్వరంపై గళమెత్తారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం సీమ రైతుల సెంటిమెంట్.. అలుగు నిర్మాణంతో శ్రీశైలం జలా శయంలో చేరే పూడికకు అడ్డుకట్ట వేయవచ్చు.. తద్వారా ప్రాజెక్టు జీవిత కాలం పెంచడం ద్వారా తెలుగు రాష్ట్రాలకు సాగునీటి, తాగునీటి కష్టాలు తీర్చవచ్చని వీరు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు ఫైలును చెత్తబుట్టలో పడే సింది. అప్పటి వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఐదేళ్లలో సిద్ధే శ్వరం అలుగు గురించి మాట్లాడిన పాపాన పోలేదని రైతులు అంటున్నారు. ఈ నేపథ్యంలో సిద్దేశ్వరంపై చట్టసభలో చర్చ జరగడం ఆశావహ పరిణామం. దీంతో సీమ ప్రజల ఆకాం క్షగా, సెంటిమెంట్‌గా మారిన సిద్దేశ్వరం అలుగు నిర్మాణానికి సానుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని భావించవచ్చు. ఈ వివరాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

శ్రీశైలం ప్రాజెక్టు సామర్థ్యం 311 టీఎంసీలు. పూడిక చేరడంతో 215 టీఎంసీలకు పడిపోయింది. తాజాగా అంచనా వేస్తే 180 టీఎంసీలకు చేరుతుందని రాయలసీమ సాగునీటి నిపుణులు పేర్కొంటున్నారు. ఏటా 2.5 టీఎంసీల పూడిక జలాశయంలో చేరుతుందని అంచనా. అదే క్రమంలో శ్రీశైలం ఎగువన 1985లో తెలుగుగంగ ప్రాజెక్టులో భాగంగా ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 21,500 క్యూసెక్కుల ప్రవా హంతో పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నిర్మించారు. 2004లో అధికారం చేపట్టిన నాటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 44 వేల క్యూసెక్కులకు పెంచారు. రాయలసీమ జిల్లాలకు సాగు, తాగు నీరు అందించే తెలుగుగంగ కాలువ, ఎస్ఆర్‌బీసీ, గాలేరు-న గరి సుజల స్రవంతి (జీఎన్ఎస్ఎస్) ప్రాజెక్టు, హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు (హెచ్ఎన్ఎస్ఎస్)లు నిర్మించారు. కేసీ కాలువ కూడా సాగునీరు అందించేలా ముచ్చుమరి లిఫ్ట్ ఏర్పాటు చేశారు. ఆయా ప్రాజెక్టులకు శ్రీశైలం ఎగువ నుంచే కృష్ణా వరద జలాలు మళ్లించాల్సి ఉంది. ఏటేటా పూడిక చేరడం, 854 అడుగుల దిగువకు డ్యాం నీటి మట్టం పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కృష్ణా జలాలు సీమ రైతులకు అందని ద్రాక్షే అవుతున్నది. ఈ సమస్యకు ఏకైక పరిష్కారం సంగమేశ్వరం చెంతన రెండు కొండల మధ్యలో 'సిద్దేశ్వరం అలుగు' నిర్మాణమేనని ఏనాడో సాగునీటి నిపుణులు తేల్చారు. ఈ అలుగు సాధన కోసం రాయలసీమ సాగునీటి సాధన సమితి సహా వివిధ రాయలసీమ సంస్థలు పోరాటం చేస్తు న్నాయి. 2016 మే 31న వేలాది మంది రైతులు సిద్దేశ్వరం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆనాడు టీడీపీ అధికారంలో ఉంటే.. వైసీపీ ప్రతిపక్షంలో ఉంది. రాజకీయ లబ్ధి కోసం వైసీపీ నాయకులు రైతుల ఉద్యమానికి మద్దతుగా నిలిచారు. అధికారం చేపట్టాక ఐదేళ్లు సిద్దేశ్వరం అలుగు ఊసే ఎత్తలేదు. తాజాగా టీడీపీ కూటమి అధికారంలో ఉన్నప్పటికీ .. ఆ పార్టీ ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మండలిలో సిద్దేశ్వరం గళం వినిపించారు.

### 2011లోనే నిపుణుల కమిటీ ఆమోదం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం సాధ్యాసాధ్యాలపై అధ్యయనం కోసం 2011 మార్చి 11న అప్పటి ఇంజనీర్-ఇన్- చీఫ్ (ఏడబ్ల్యూ) ఎంకే రెహమన్ ఛైర్మన్/కన్వీనర్‌గా ఐదుగురు ఇంజనీరింగ్ నిపుణులతో కమిటీ వేశారు. ఈ కమిటీలో మీడియం ఇరిగేషన్ ఈఎన్‌సీ పీఎస్ఆర్ సుబ్రమణ్యం, ఇరిగేష న్ ఈఎన్‌సీ సి. మురళీధర్, డబ్ల్యూబీపీ డైరెక్టర్ ఎం. సాంబ మూర్తి, కర్నూలు జిల్లా ప్రాజెక్ట్ సీఈ కె. జలంధర్ సభ్యులుగా



సిద్దేశ్వరం అలుగు నిర్మాణం ప్రదేశం

ఉన్నారు. అధ్యయనం తరువాత ఈ కమిటీ 2011 ఆగస్టు 19న ఆ కమిటీ సమావేశమై కీలక అంశాలపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. శ్రీశైలం ఎగువన కృష్ణా నదిపై రాయలసీమ కరువు పీడిత జిల్లాలకు సాగు, తాగునీరు అందించే 8 ప్రాజెక్టులు ఉన్నాయి. శ్రీశైలం నుంచి విద్యుత్ ఉత్పత్తి పేరిట నీటిని దిగు వకు విడుదల చేస్తున్నారు. డ్యాం నీటి మట్టం 854 అడుగు లకు తగ్గిపోతే సీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయలేని పరిస్థితి ఉంది. అదే జరిగితే కరువుసీమ జిల్లాలకు తాగు, సాగునీరు అందడం కష్టం అవుతున్నది. దీంతో రాయలసీమ కరువు ప్రాంతంలో తాగు, సాగునీటి అవసరాలు తీర్చాలంటే సిద్దేశ్వరం అలుగు నిర్మాణం అవసరం ఉందని నిపుణుల కమిటీ నిగ్గుతేల్చింది. నాటి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. అదే క్రమంలో 854 అడుగుల నీటి మట్టంలో అలుగు నిర్మిస్తే.. శ్రీశైలంలో ఏటా చేరే 2.5 టీఎంసీ పూడికను సంగమేశ్వరం వెనుకాలే ఆపేసి డ్యాం జీవితకాలం పెంచవచ్చు.. అధిక వర దలు వస్తే పోతిరెడ్డిపాడు నుంచి వరదను మళ్లించి డ్యాంకు రక్షణ కల్పించవచ్చని సీమ సాగునీటి నిపుణులు పేర్కొంటు న్నారు. రాష్ట్ర విభజన తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం, వైసీపీ ప్రభుత్వాలు రెండూ పట్టించుకోలేదు. దీంతో అప్పట్లో ఆ రెండు ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకతను మూటగ ట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ విడత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో విధాన సభ వేదికగా సిద్ధే శ్వరం ఆ పార్టీ ఎమ్మెల్సీలే చర్చనీయాంశం చేయడం స్వాగతిం చాల్సిన పరిణామం.

### సిద్దేశ్వరంపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు

రాయలసీమ సెంటిమెంట్‌గా మారిన సిద్దేశ్వరం అలుగు నిర్మించాల్సిందే అని కడప జిల్లాకు చెందిన రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ గళమెత్తారు. ఈ ప్రాజెక్టు సాధ్యాసా ధ్యాలు, ఆంధ్రప్రదేశ్ మొత్తానికి ఏ విధరంగా ప్రయోజనమో ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి అంకె లతో సహా వివరించారు. అలుగుపై ప్రజల్లో ఆకాంక్ష బలంగా ఉంది.. రైతుల ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నారు... ప్రభుత్వం తప్పక చేపట్టాలని మంత్రి ఫరూక్ మండలిలో వాయిస్ వినిపించారు.

### పరిశీలించి చేపడుతాం

ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, మంత్రి ఫరూక్ అడి గిన ప్రశ్నలకు మంత్రి నిమ్మల రామానా యుడు సమాధానం ఇస్తూ సిద్దేశ్వరం అలుగు నిర్మాణం వల్ల అదనపు నీటి సామర్థ్యం ఉంటే తప్పకుండా పరిశీలించి చేపడుతామని వివరిం చారు. 2013 జూన్ 26న అప్పటి ప్రభుత్వం 2120 మెమో ఇచ్చింది. శ్రీశైలం ఫోర్‌షోర్ ఏరియాలో మరో డ్యాం నిర్మాణం వల్ల అదనంగా నీటి నిల్వ ఉండదని, ఆ ప్రాజెక్టు అవసరం లేదని తేల్చిచెప్పారు. 2016-17లో మళ్లీ సిద్దేశ్వరం ప్రతిపాదన వచ్చింది. అంతర్ రాష్ట్ర సమస్య ఉందని, దీని వల్ల ప్రయోజనం లేదని 2018 సెప్టెంబరు 12న ఆనాటి ఈఎన్‌సీ కూడా లేఖ ఇచ్చారని ఆయన అన్నారు. రాయలసీమ ప్రాంతానికి నీటి ఇచ్చే విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే హంద్రీనీవాకు రూ.2,500 కోట్లు కేటాయించి విస్తరణ చేపట్టబోతున్నామని తెలిపారు. సిద్దేశ్వరంపై కూడా అధ్యయనం చేసి అదనపు నీటి నిల్వకు అవకాశం ఉంటే .. రాయలసీమ రైతులకు ఉప యోగకరంగా ఉందంటే తప్పక చేపడుతామని మంత్రి అన్నారు.

### మంత్రి నిమ్మల డొంకతిరుగుడు సమాధానం

సిద్దేశ్వరంపై మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం డొంకతిరుగుడుగా ఉంది. 2011లోనే ఐదుగురు నిపుణుల కమిటీ సిద్దేశ్వరం నిర్మాణం అవసరం ఉందని నివేదిక ఇచ్చింది. ఏటా 2.50 టీఎంసీలు పూడిక శ్రీశైలంలో చేరుతు న్నది. ఇప్పటికే 311 టీఎంసీలు నుంచి 215 టీఎంసీలకు తగ్గింది. తాజాగా అంచనా వేస్తే 180 టీఎంసీలు కూడా ఉండదు. అంటే దాదాపు 100 టీఎంసీలు సామర్థ్యం కోల్పోయాం. సిద్దేశ్వరం అలుగు ద్వారా పూడికకు కట్టడి చేసి శ్రీశైలం డ్యాం జీవిత కాలం పెంచవచ్చు. అదనపు సామర్థ్యం ఉండదని ప్రతిపాదన తుంగలో కలిపే ప్రయత్నం చేయకూ డదు.

- బొజ్జ దశరథరామిరెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు

## చిరుతల దాడి

50 గొర్రె పిల్లల మృతి



శింగనమలలో చిరుతల దాడిలో చనిపోయిన గొర్రె పిల్లలు

శింగనమల, నవంబరు 18 (ఆంధ్ర జ్యోతి): మండల కేంద్రానికి సమీపంలోని మాలకొండ వద్ద చిరుతలు దాడి చేయ డంతో 50 గొర్రెపిల్లలు మృతి చెందా యి. శింగనమలకి చెందిన నాగలాపురం రాఘవ, ఎరికిల నాగరాజు మాల కొండ చాకరేవు గుట్ట వద్ద గొర్రెల మంద తోలారు. కాపరులు సోమవారం ఉదయం గొర్రెలను మేతకు తీసుకెళ్తూ 60 పిల్లలను ఒక చోట చేర్చి, ఇనుప కడ్డీ లతో చేసిన కంచెవేసి వెళ్లారు. సాయం త్రం తిరిగి వచ్చి చూడగా కంచెలో ఉన్న 50పైగా గొర్రెల పిల్లలను చిరుతలు దాడి చేసి చంపేసినట్లు గుర్తించారు. నాగలా పురం రాఘవ చెందిన 32 గొర్రెపిల్లలు, ఎరికల నాగరాజు చెందిన 18 గొర్రెపిల్లలు మృతి చెందాయి. రూ.లక్షపైగా నష్టం వాటిల్లినట్లు కాపారులు వాపోయారు. మాలకొండ ప్రాంతంలో దాదాపు ఐదు చిరుతలు తిరుగుతున్నా యని, ప్రతి రోజు ఎక్కడో ఒక చోట జీవాలపై దాడి చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## 1.588 టీఎంసీల నీటినిల్వ

బెళుగుప్ప, నవంబరు 18(ఆంధ్రజ్యోతి) : మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్‌లో ప్రస్తుతం 1.588 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు హంద్రీనీవా అధికారులు సోమవారం తెలిపారు. ప్రస్తుతం రిజర్వా యర్‌లో ఇన్‌ఫ్లో 1087 క్యూసెక్కులుం డగా.. ఔట్‌ఫ్లో కింద హెచ్ఎన్ఎస్ఎస్- 2కు 990 క్యూసెక్కులు వెళుతున్నట్లు పేర్కొన్నారు.

## పోలీసు శాఖలో భారీగా బదిలీలు

వీఆర్‌కు సీఐ మోహన్... పలువురు ఎస్ఐలు, 74 మంది కానిస్టేబుళ్లకు స్థానచలనం

పుట్టపర్తి రూరల్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పోలీసు శాఖలో పెద్దఎత్తున బదిలీలు చేశారు. వివిధ పోలీసు స్టేషన్లలో పనిచేస్తున్న సీఐ, పలువురు ఎస్ఐలు, కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ సోమవారం రాత్రి ఎస్పీ రత్న ఉత్తర్వులు జారీ చేశారు. కదిరి రూరల్ అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న సీఐ మోహన్‌ను వీఆర్‌కు పంపారు. జిల్లా వీఆర్‌లో ఉన్న నిరంజన్‌రెడ్డిని కదిరి రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులి చ్చారు. వీఆర్‌లో ఉన్న ఎస్ఐలు మునిప్రతాప్‌ను హిందూపురం రూరల్ స్టేషన్‌కు, రాజకుల్లాయప్పను గుడిబండకు, ఇసాక్‌బాషాను ముదిగుబ్బకు, మహమ్మద్ అలీని సీసీఎస్‌కు, రమణారెడ్డిని కదిరిరూరల్‌కు, రాజాప్ర సాద్‌ను హిందూపురం టూటౌన్‌కు, జయప్పను వీసీఆ ర్‌కు, బ్రహ్మానందరెడ్డిని హిందూపురం టూటౌన్‌కు, కియ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న నజీర్ అహమ్మద్‌ను రోడ్ సేఫ్టీ పెనుకొండ సబ్‌డివిజన్‌కు, చెన్నేకొత్తపల్లిలో పనిచే స్తున్న సూర్యనారాయణను రోడ్‌సేఫ్టీ ధర్మవరం సబ్‌డివి జన్‌కు బదిలీ చేశారు. ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయనీ, బదిలీ అయిన స్థానాల్లో వెంటనే రిపోర్టు చేసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

### 74 మంది కానిస్టేబుళ్లు..

జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో పనిచేస్తున్న 74 మంది కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులిచ్చారు. జిల్లా ఏర్పడిన రెండేళ్లలో ఇంత భారీగా కానిస్టేబుళ్ల బదిలీలు చేపట్టడం ఇదే ప్రథమం.

క్రైంకార్నర్

## ఆటో బోల్తా

పదిమందికి గాయాలు - ఇద్దరి పరిస్థితి విషమం

గుత్తి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): దైవదర్శనానికి వెళ్లి తిరిగి స్వగ్రామా నికి వెళ్తుండగా ఆటో అదుపుతప్పి బోల్తా పడటంతో పది మంది గాయపడ్డారు. ఈ సంఘటన పట్టణ శివారు గుంతకల్లు రోడ్డు చెరువుకట్ట సమీపంలో సోమవారం జరిగింది. నంద్యాల జిల్లా నందివర్గం గ్రామానికి చెందిన హనుమన్న తన కుటుంబసభ్యులు పిల్లలు, పెద్దలు 15 మంది ఆటోలో ఆదివారం గుంతకల్లు మండలం లోని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్లారు. తిరిగి అదే ఆటోలో స్వగ్రామానికి వెళ్తుండగా పట్టణంలోని గుంత కల్లు రోడ్డు చెరువు కట్ట వద్ద ఆటో అదుపు తప్పి పక్కనే ఉన్న ముళ్లపొదల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. స్థానికులు గమనించి ఆటోలో ఉన్నవారిని బయటకు తీశారు. గాయపడిన వారిని మరో ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో హనుమన్న, అంజినమ్మ, రామాంజినేయులు, తిరుమలమ్మ, లక్ష్మీనా రాయణతో పాటు మరో ఐదుగురు ఉన్నారు. వీరిలో అంజినమ్మ, హనుమన్న పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.



కంప చెట్లలో బోల్తా పడిన ఆటో

## గోమాంసం తరలిస్తున్న ముగ్గురి అరెస్టు



గోమాంసం తరలిస్తున్న కారు

గోరంట్ల, నవంబరు18 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని గోవధ శాలలు, మాంసం ర వాణాపై పోలీసులు పదేప దే దాడులు చేస్తున్నా వారి లో మార్పు రావట్లేదు. య థేచ్ఛగా రవాణా చేస్తున్నారు. మండలంలోని గుమ్మయ్యగా రిపల్లి కూడలిలో 400 కిలోల గోమాంసాన్ని కారులో తరలిస్తుండగా పోలీసులు ఆదివారం రాత్రి పట్టుకున్నారు. ముగ్గురిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు సీఐ శేఖర్ తెలిపారు. కారులో గోమాంసం తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. కర్ణాటకలోని బాగేపల్లి వాసి హైదర్‌అలీ, గోరంట్లకు చెందిన తండ్రి, కొడుకు షేక్ అన్సర్, అన్వర్ సాబ్‌ను అరెస్టు చేశారు. కారుతోపాటు కవర్లలో ప్యాకింగ్ చేసిన మాంసాన్ని పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## కోడి పందేలు ఆడుతున్న 16 మంది...

అనంతపురం క్రైం, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): కోడిపందేలు ఆడుతున్న 16 మందని ఇటుకలపల్లి పోలీసులు పట్టుకున్నారు. రెండు రోజుల కిందట ఉప్పరపల్లి సమీపంలో కోడిపందేలు నిర్వహిస్తునట్లు సమాచారం అందడంతో సీఐ హేమంత్‌కుమార్, ఎస్ఐ విజయ్‌కుమార్‌లు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహిం చారు. అయితే అప్పుడు అక్కడున్న వారంతా వాహనాలు కూడా పరారు కాగా ఒకరు మాత్రం దొరికారు. ఆ వ్యక్తి, వాహనాల ఆధారంగా ఆరా తీసిన పోలీసులు సోమవారం 16మందిని అ రెస్ట్ చేశారు. వారి నుంచి 60,100లు, రెండు పందెం పుంజుకోళ్లు, 4 కోడి కత్తులు, 18 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

## యువకుడి ఆత్మహత్య

అనంతపురం క్రైం, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసైన ఓ యువకుడు ఆత్మహత్య చేసు కున్నాడు. రాజీవ్‌కాలనీకి చెందిన ఎరుకుల ఏడుకొం డలు(20) గంగిరెద్దులు, ఆవులను కొత్త ఇళ్లల్లోకి తీసు కెళ్లే పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు 16 ఏళ్లకే పెళ్లి జరిగింది. భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఇతను గత కొంతకాలంగా తాగుడుకు అలవాటుప డ్డాడు. ఈక్రమంలో సోమవారం మధ్యాహ్నం తన ఇంట్లోనే మద్యంలోకి ఎలుకలమందు కలుపుకుని తాగాడు. అపస్మారస్థితిలో పడిపోయిన అతడని కుటుంబసభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. ఆత్మహ త్యకు కారణాలు తెలియరాలేదు. త్రీటౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రైవేట్ ఉద్యోగి ...

అనంతపురంలోని సోమనాథ్‌నగర్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి జయరామ్‌శెట్టి(25) విషద్రావకం తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం రూరల్ మండలం పోతుకుంటకు చెందిన జయరాం శెట్టి భార్య ఇటికల జయనందినితో కలిసి సోమనాథ్ నగర్‌లో నివాసముంటున్నాడు. వారికి పిల్లలు లేరు. మద్యం ఎక్కువగా తాగేవాడు. ఈ క్రమంలో భార్యాభ ర్తల మధ్య గొడవలు జరుగుతుండేవి. దీంతో మన స్తాపం చెందిన జయరామ్‌శెట్టి ఆదివారం తన గది లోకి వెళ్లి కురులకు వాడే ద్రావకాన్ని తాగాడు. కుటుంబసభ్యులు గమనించి ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ రాత్రికి మృతి చెందాడు. త్రీటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి సండే క్లాసిఫైడ్స్ SUNDAY CLASSIFIEDS

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647

AJA- 198470

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

న్యూస్ బాక్స్...

## సాయిభక్తులకు మంచినీరు పంపిణీ



వాటర్ బాటిళ్లను అందజేస్తున్న ఊరువాకిలి సురేష్‌నాయుడు

పుట్టపర్తిరూరల్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా 99వ జయంత్యుత్సవాలను పురస్కరించుకుని భక్తులకు మంచినీరు, ప్రసాదాల పంపిణీ చేపట్టారు. సోమవారం శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పట్టణ వాసులతోపాటు సమీపగ్రామాల భక్తులు వేలాదిమంది పాల్గొన్నారు. రథోత్సవానికి విచ్చేసిన సాయిభక్తులకు పట్టణానికి చెందిన సాయిభక్తుడు, తెలుగు యువత నాయకుడు ఊరువాకిలి సురేష్‌నాయుడు 20 వేల మినరల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. మరికొంత మంది సాయిభక్తులు పెదవెంకమరాజు కల్యాణమండపం వద్ద ప్రసాదాలు పంపిణీ చేశారు.

## హౌస్ హోల్డ్ సర్వే తప్పనిసరి

నంబులపూలకుంట, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రతి కుటుంబం తప్పకుండా హౌస్ హోల్డ్ సర్వే చేయించుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ అంజినప్ప సోమవారం పేర్కొన్నారు. మండలంలో 10,558 గృహాలున్నాయనీ, 5,155 హౌస్ హోల్డ్ సర్వే పూర్తి చేశామని అన్నారు. అన్ని సచివాలయ సిబ్బందిలో ఈ సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. హౌస్ హోల్డ్ సర్వే చేయించుకోకపోతే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందవన్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు కూడా స్వగ్రామాలకు వచ్చి సర్వే పూర్తి చేయించుకోవాలన్నారు.

## పాఠశాల పనివేళల పెంపు తగదు

నంబులపూలకుంట, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉన్నత పాఠశాలలో పనివేళలు సాయంత్రం ఐదుగంటల వరకు పొడిగించుకోవాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃసమీక్షించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల పనివేళల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికే బోధనేతర పనులు, రెసిడెన్షియల్ శిక్షణతో ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. బోధనకు ఆటంకం కలిగించే యాప్‌ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ గౌరవాధ్యక్షుడు రామాంజులయాదవ్, నేతలు మురళి, శివయ్య, గోవర్ధన్‌రెడ్డి, రహీమ్, వెంకటరమణారెడ్డి, రామమోహన్, లాలూసాబ్, జ్యోతి, వరలక్ష్మి, జయశ్రీ పాల్గొన్నారు.

## వెంకన్నకు వెండి వస్తువుల సమర్పణ



వెండివస్తువులతో ఎంజీ రెడ్డి కుటుంబ సభ్యులు

తనకల్లు, నవంబరు18(ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామికి 6.7 కిలోల (రూ.7 లక్షల విలువైన) వెండి వస్తువులను మండలంలోని కనసానివారిపల్లికి చెందిన పారిశ్రామిక వేత్త ఎంజీ రెడ్డి అందజేశారు. సోమవారం తిరుమలలో వాటిని కుటుంబ సభ్యులతో కలిసి అర్చకులకు అందజేశారు.

## జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



శైలజ

కదిరి అర్బన్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు స్థానిక హరీష్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువు తున్న శైలజ ఎంపికైంది. గుంటూరులో అక్టో బరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా తరపున పాల్గొంది. ఈనెల 24 నుంచి 28 వరకు రాయపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుంది. శైలజను కరస్పాండెంట్ ఎంఎస్ కిరణ్, ఉపాధ్యాయులు, పీఈటీ ప్రసన్నకుమార్ అభినందించారు.

## అవినీతిపై విచారణ చేపట్టండి

తనకల్లు, నవంబరు18(ఆంధ్రజ్యోతి): ఉపాధి పనులు ప్రారంభించకనే.. వాటిని సంబంధించిన నిధులను గృహ నిర్మాణ శాఖ అధికారులు స్వాహా చేశారని, ఈ అవినీతిపై విచారణ చేపట్టాలని కాంగ్రెస్, సీపీఎం, రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవె న్స్‌లో వినతి పత్రం అందజేశారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకుడు తోపుపారేసు, సీపీఎం రమణ, శివన్న, రైతు సంఘం వెంకటరమణ పాల్గొన్నారు.

## కుంట నీరు వృథా

నంబులపూలకుంట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం సమీపంలోని మల్లిరెడ్డికుంట నీరు తూము ద్వారా వృథాగా పోతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు కుంట పూర్తిగా నిండింది. దీంతో రైతులు ఆనందపడ్డారు. తూము ద్వారా నీరు వృథాగా పోతోంది. దీంతో రైతులు వాపోతున్నారు. కుంటలో నీరుంటే పశువుల దాహార్తి తీరడంతోపాటు, బోరుబావుల్లో నీరు పుష్కలంగా ఉంటుందంటున్నారు. మండలకేంద్రానికి తాగునీటి సమస్య ఉండదని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నీటి వృథాను అరికట్టాలని రైతులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఫిర్యాదుల వెల్లువ

పుట్టపర్తి టౌన్, నవంబరు18 (ఆంధ్ర జ్యోతి): స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతులు వెల్లువెత్తాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు 190 ఫిర్యాదులు సమర్పించారు. వాటిని కలెక్టర్ చేతన్ స్వీకరించారు. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయాశాఖల అధికారులకు అప్పగించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు అపార్ జారీ వేగవంతం చేయాలన్నారు. పుట్టిన తేదీ మార్పు చేయడానికి తహసీల్దార్, పంచాయతీ ధృవీకరణ పత్రాలు అవసరమన్నారు. చిన్న చిన్న మార్పులపై సంబంధింత ప్రధానోపాధ్యాయులు ధృవపత్రాలు జోడించి, ఆన్‌లైన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జేసీ అభిషేక్‌కుమార్, డీఎస్‌ఓ వంశీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.


## డీపీఓలో..

పుట్టపర్తిరూరల్ (ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయం (డీపీఓ)లో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 50 అర్జీలు అందాయి. ఎస్పీ రత్న వాటిని స్వీకరించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మ హిళలు, దివ్యాంగులు, వృద్ధుల వద్దకే ఎస్పీ వెళ్లి, ఫిర్యాదులు స్వీకరించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించి, చట్టపరిధిలో తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పునరావృతం కాకూడదన్నారు. కార్యక్రమంలో పెనుకొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఆర్ డీఎస్పీ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# దర్జాగా.. కబ్జా...!

నీట మునిగిన పొలాలు





**వైసీపీ ప్రభుత్వం పోయి.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు అవుతున్నా.. వైసీపీ నేతల ఆడగాలు ఏ మాత్రం తగ్గలేదు. కొందరు అవినీతి, స్వామి భక్తి ఉన్న అధికారుల అండతో వారు దందాలను కొనసాగిస్తూనే ఉన్నారు. నంబులపూలకుంట తహసీల్దార్ కార్యాలయం సమీపంలోనే అక్రమంగా లేఅవుట్లు వేయడం ఇందుకో నిదర్శనం. పంచాయతీ అధికారులు నోటీసులు.. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే కబ్జాదారులు ఆ నోటీసులను బేఖాతర్ చేయడమే కాకుండా.. ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను సైతం తొలగించి.. తమ దందాను కొనసాగిస్తున్నారు. వీరికి రెవెన్యూ అధికారుల అండ ఉండటంతోనే ఇలా అక్రమాలకు పాల్పడుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**

**ఆగని వైసీపీ ఆడగాలు ..**

- రెండు చెరువుల మధ్య అక్రమ లేవుట్
- తహసీల్దార్ కార్యాలయం పక్కనే దందా
- పంచాయతీ అధికారులు నోటీసులిచ్చినా బేఖాతర్
- హెచ్చరిక బోర్డులను సైతం తొలగించిన వైనం

నంబులపూలకుంట, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయం వెనుక వైపు కదిరి - రాయచోటి ప్రధాన రహదారి నల్లగంగమ్మ గుడి సమీపంలో బీడు భూములు కొందరు వైసీపీ నేతలు కొనుగోలు చేశారు. ఏపుగా పెరిగిన కంపచెట్లను తొలగించారు. మట్టిని తరలించి చదును చేశారు. మొదట వ్యవసాయానికి భూమిని చదును చేస్తున్నామంటూ.. చివరికి అక్రమంగా లేఅవుట్లు వేశారు. లే అవుట్ రాళ్లను నాటుతుండగా రెండుసార్లు పంచాయతీ అధికారులు అనుమతి లేకుండా రాళ్ల నాటకూడదని నోటీసులు ఇచ్చారు. వాటిని బేఖాతర్ చేశారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే.. రాత్రికి రాత్రి వాటిని తొలగించి.. రాళ్లు నాటేశారు. దీంతో ఆ అధికారులు మిన్నకుండిపోయారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ నాయకులు అక్రమ లేఅవుట్ వేస్తున్నా రెవెన్యూ అధికారులు స్పందించక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

● నష్టపోతున్న రైతులు

ఈ భూమికి పైభాగంలో మల్లిరెడ్డికుంట ఉంది. ఈ కుంట ఇటీవల కురిసిన వర్షాలకు నిండి మరవ పారుతోంది. ఆ నీరు ఈ లేఅవుట్ ద్వారా గుండాదేవర చెరువులోకి వెళ్లాల్సి ఉంది. ఆ కాలువ వీరు స్థలంలో నుంచే వెళ్లాల్సి ఉంది. ఆ కాలువను దాదాపు పూడ్చివేసి.. చిన్న కాలువలా తయారు చేశారు. ఆ నీరు వీరి స్థలంలోకి రాకుండా ఎత్తుగా మట్టి వేశారు. దీంతో నీరు ఆ చిన్న కాలువ ద్వారా వెళ్లకపోవడంతో.. వెనుక ఉన్న పంట పొలాలు మొత్తం నీట మునిగాయి. ఈ విషయాన్ని బాధిత రైతులు పలుమార్లు లేఅవుట్ యజమానుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. ప్రస్తుతం వరిపంట సాగుచేశామని, పూర్తిగా నీట మునిగిందని ఆ రైతులు వాపోతున్నారు.

● నిబంధనలు తూచ్..

వ్యవసాయ భూమిని కమర్షియల్‌గా మార్చుకోవాలంటే ముందుగా రెవెన్యూ, రిజిష్టర్ కార్యాలయాల్లో అనుమతి తప్పనిసరి. అంతేకాకుండా ఎకరాకు పదిసెంట్ల భూమిని గ్రామ పంచాయతీకి ఇవ్వాల్సి ఉంది. ఇందులో పంచాయతీ వారు బడి, గుడి, పార్కు, ప్రభుత్వ కార్యాలయం, గ్రంథాలయం నిర్మించాల్సి ఉంటుంది. నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి లేఅవుట్లు వేస్తున్నా.. ఎక్కడా ఈ నిబంధనలు పాటించలేదు.



లే అవుట్‌లో నిలిచిన నీరు



మరువనీరు వెళ్లడానికి ఉంచిన చిన్నపాటి కాలువ

ప్రధాన రహదారికి 40 అడుగుల దూరంలో ప్లాట్లు వేయాల్సి ఉంది. లోపల 20 అడుగుల రోడ్డు వదిలాల్సి ఉంది. నీరు, విద్యుత్, రోడ్లు, మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇవి ఎక్కడ చేయకనే దర్జాగా ప్లాట్లు వేసి, సెంటు సుమారు రూ. 7 లక్షల ప్రకారం విక్రయిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం సమీపంలోనే ఈ తతంగం జరుగుతున్నా... లంచాలకు అలవాటు పడ్డ కొందరు రెవెన్యూ అధికారులు ఆ కబ్జాదారులకు వంతన పాడుతుండటంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కొంత కట్టారు**

మట్టి తరలించే సమయంలో వారు రూ.1.20 లక్షలు కట్టారు. ల్యాడ్ కన్వెర్షన్‌కు కొంత నగదు చెల్లించారు. ఆ భూమి పూర్తిగా ఆన్‌లైన్‌లో లేదు. ఇటీవల సంబంధిత రైతులు దరఖాస్తు చేసుకున్నారు.

తహసీల్దార్ నరేంద్రకుమార్

**అనుమతి లేదు**

పుడా అనుమతి పొందాలి. అనుమతి లేకుండా ప్లాట్లు వేయకూడదు. ఇప్పటికే ఒకసారి లేఅవుట్‌లో నాటిన రాళ్లు తొలగించాం. అనుమతిలేనిదే ప్లాట్లు వేకూడదని హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేశాం.

- రమేష్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి

# ఆ ఐదు గ్రామాలకు నీరివ్వండి

**అనంత కలెక్టర్‌కు పరిటాల శ్రీరామ్ వినతి**



కలెక్టర్‌తో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరంరూరల్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): తాడిమర్రి మండలంలోని రామాపురం, కునుకుంట్ల, చిలకొండయ్యపల్లి, నార్పల మండలంలోని గూగుడు, ముచ్చుకుంటపల్లి గ్రామాలకు పులివెందుల బ్రాంచి కెనాల్ (పీబీసీ) నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అనంతపురం కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కోరారు. సోమవారం పరిటాల శ్రీరామ్ తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామస్థులతో కలిసి అనంతపురం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి నీటిసమస్య వివరించారు. హెచ్చెల్సీ కాలువకు అనుబంధంగా ఉన్న పులివెందుల బ్రాంచి కెనాల్‌కు కొన్ని సంవత్సరాలుగా నీరు విడుదల చేయకపోవడంతో ఈ ఐదు గ్రామాల ప్రజలు తాగు, సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల అవసరాలకు తీర్చడానికి ఎర్ర్‌వైల్ పీబీసీ కెనాల్ నుంచి తగినంత ఎక్కువ నీటిని విడుదల చేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ వినోద్‌కుమార్ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం అక్కడున్న పరిస్థితులపై ఇరిగేషన్ అధికారుల ద్వారా సమాచారం తీసుకుని, ఉన్నత స్థాయిలో చర్చించి ఐదు గ్రామాలకు నీరందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఘనంగా కనకదాస జయంతి





బుక్కపట్నంలో నివాళులు అర్పిస్తున్న కురుబలు

బుక్కపట్నం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కురుబల ఆరాధ్య దైవం కనకదాస జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కనదాసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పురవీధుల్లో ఆయన చిత్రపటాన్ని ఊరేగించారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కత్తె రాజు, సోమకోటి మల్ల, రాజు, మంజు, క్యాంటిన్ రవి, చిన్నా, అశోక్ పాల్గొన్నారు.

● ధర్మవరంరూరల్: కురుబల ఆరాధ్యదైవమైన కనకదాస జయంత్యుత్సవాలను పట్టణంలోని కురుబలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కురుబలు ఎర్రగుంట సర్కిల్ నుంచి కళాజ్యోతి సర్కిల్ వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాజ్యోతి సర్కిల్‌లోని కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కమతం కాటమయ్య మాట్లాడుతూ... కురుబల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో కురుబ కళ్యాణ మండలం ప్రెసిడెంట్ మల్లికార్జున, కార్యదర్శి కప్పల బలరాముడు, ట్రెజరర్ బండి ఉజ్జినప్ప, గొట్లూరు అనిల్‌గౌడ్, పోతుకుంట రమేష్, టీడీపీ 23వ వార్డు ఇన్‌చార్జి ఆడ్ర మహేష్, బిల్లే శ్రీనివాసులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



నరసింహుడి మృతదేహం

కొత్తచెరువు, నవంబరు 18(ఆంధ్ర జ్యోతి): మండలంలోని లోచర్ల గ్రామానికి చెందిన తిప్పయ్యగారిపల్లి గంగాద్రి కుమారుడు, అయ్యప్ప మాల ధారుడు నరసింహుడు (36) విద్యుదా ఘాతంతో సోమవారం సాయంత్రం మరణించాడు. నరసింహుడు మోటారు రీవైండింగ్ చేస్తూ జీవిస్తున్నాడు. సోమవారం మల్లెంపల్లి వద్ద పొలంలో మోటారు అమర్చుతూ స్టే వైరు ఏర్పాటు చేస్తుండగా... విద్యుత్ తీగలకు స్టే వైర్ తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురైన అతన్ని.. రైతులు వెంటనే స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే అతను మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## ఈద్గాలకు స్థలాలు కేటాయించండి

పుట్టపర్తి టౌన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈద్గా, కబారస్తాన్‌లకు స్థలాలు కేటాయించాలని కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో కలెక్టర్ టీఎస్ చేతన్‌కు ముస్లింలు వినతిపత్రం అందించారు. ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖలందర్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం స్థలాలు కేటాయించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిందన్నారు. అయితే మండల కేంద్రాల్లో కూడా ఇవ్వాలని కోరారు. చాలా మండలాల్లో ముస్లిం జనాభాకు అనుగుణంగా కబరస్తాన్‌లు లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రంజాన్, బక్రీద్ తదితర పండుగల వేళల్లో మసీదుల్లోనే ప్రార్థనలు చేసుకోవాల్సివస్తోందన్నారు. కార్యక్రమంలో ముస్లిం సంఘం నాయకులు షరీఫ్, హైదర్‌వలీ, షబ్బీర్, షకూర్, ఇర్షాన్, మైనోద్దీన్ పాల్గొన్నారు.

### చట్టాలపై అవగాహన

తనకల్లు, నవంబరు18(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన కొక్కంటిలో కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి సోమవారం పర్యటించారు. ఆ గ్రామస్థులకు రోడ్డు భద్రత, వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. డయల్ 100 ప్రాముఖ్యతను వివరించారు. ఆయన వెంట ఎస్ఐ గోపీ, సిబ్బంది ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

## ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వరాదు

కొత్తచెరువు, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): క్రిస్టియన్ మతంలోకి చేరిన ఎస్సీ సర్టిఫికెట్ (కుల ధ్రువీకరణ పత్రం) ఇవ్వరాదని బీజేపీ నాయకులు సోమవారం తహసీల్దార్ నీలకంఠారెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారికి మైనార్టీ సర్టిఫికెట్ అందజేయాలన్నారు. మత మార్పిడి చేసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రం ఎస్సీ రిజర్వేషన్ సర్టిఫికెట్ పొందడంతో నిజమైన ఎస్సీలకు అన్యాయం వాటిల్లుతోందన్నారు. కావున మతం మార్చుకున్న వారికి బీసీ సర్టిఫికెట్ ఇస్తే నిజమైన ఎస్సీలకు మేలు చేకూరుతుందన్నారు. ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణ చేపడుతున్న నేపథ్యంలో నిజమైన ఎస్సీలకు అన్యాయం జరగరాదని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీజేపీ నాయకులు శేషాద్రినాయుడు, రామానాయుడు, సుదర్శన్‌నాయుడు, దివ్యతేజ, గంగానాయుడు ఉన్నారు.





ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

## మఠం భూమిలో పేదలకు పట్టాలివ్వాలి

బత్తలపల్లి, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): బత్తలపల్లి నిడుమామిడి జగం మఠం భూమి రికార్డులలో మాజీ ఎమ్మెల్యే అనుచరుల పేర్లను తొలగించి... అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బత్తలపల్లిలో తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి.. అక్కడ ధర్నా చేపట్టారు. గత వైసీపీ పాలకులు ఎక్కడ విలువైన భూములు కనిపించినా.. కబ్జాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. వందల కోట్లు విలువైన ఈ మఠం భూమిని కబ్జా చేయడంలో భాగంగా వైసీపీ నాయకుల పేరు మీద 1బీలో పేర్లు ఎక్కించారన్నారు. దీనికి పలుమార్లు ఫిర్యాదు చేసినా.. అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇల్లు లేని పేదలను గుర్తించి వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కాటమయ్య, చలపతి, మధు, వెంకటేసు పాల్గొన్నారు.

## అర్హులకు ఇంటిపట్టాలు ఇవ్వాలి

ఓబుళదేవరచెరువు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలం లోని అర్హులైన నిరుపేదలకు ఇంటిపట్టాలతో పాటు ఇళ్లు మంజూరు చేయాలని సోమవారం సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. ఇందులో సీపీఐ మండల కార్యదర్శి చలపతినాయుడు, రైతు సంఘం జిల్లా నాయకుడు పూల శ్రీనివాసులు, మహిళ సంఘం నాయకురాలు రత్నాబాయి, సుధాకర్, గంగులప్ప, రవికుమార్, పార్వతమ్మ పాల్గొన్నారు.

● తనకల్లు: అర్హులైన పేదలకు ఇంటిపట్టాలివ్వాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు, కార్యకర్తలు సోమవారం ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ రెడ్డెప్ప, లక్ష్మీదేవి, రవి, శ్రీనివాసులు, గంగన్న, రామయ్య, బాలక్రిష్ణ, చౌడప్పయాదవ్ పాల్గొన్నారు.

● గాండ్లపెంట : అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి శ్రీరాముల నాయుడు తహసీల్దార్ బాబురావుకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రెడ్డెప్ప, తిమ్మయ్యనాయుడు, చంద్రాయుడు, రామాంజులు, గంగాద్రి పాల్గొన్నారు.

● కదిరి అర్బన్ : పేదలకు ఇంటిపట్టాలు పంపిణీ చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇవ్వాలన్నారు. అనంతరం తహసీల్దార్ మురళీక్రిష్ణకు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో లియాకత్, మురళినాయక్, రమణ, శోభారాణి, భవానీ పాల్గొన్నారు.

● నల్లమాడ మండలంలోని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ నాయకులు ఆందోళన చేశారు. అనంతరం తహసీల్దార్ రంగ నాయకులకు వినతిపత్రం సమర్పించారు. ఇందులో కార్యదర్శి వెంకటరమణ, గంగాధర్, ఆదిలక్ష్మి, తిప్పన్న, నరసింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచ్-1 అనంతపురం వారు క్రింద తెలిపిన ఆస్థి తాకట్టుపై శ్రీమతి లక్కిరెడ్డి గారి శివమ్మ W/o లక్కిరెడ్డి గారి చెన్నారెడ్డి, పోతుకుంట గ్రామం, ధర్మవరం మండలం, శ్రీ సత్య సాయి జిల్లా వారికి ఋణం ఇవ్వదలచుకున్నారు దీనిపై ఎవ్వరికైనా అభ్యంతరాలు, తకరార్లు ఉన్న యెడల 7 రోజుల లోపు నాకు గానీ నా క్లయింట్‌కు గానీ తెలుపగలరు.

షెడ్యూలు

హిందూపురం రి॥డి॥ ధర్మవరం సబ్ రి॥డి॥కి చేరిన ధర్మవరం మండలం కుణుతూరు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెం.335-1లో 26సెంట్ల స్థలం.

చెక్కుబంది:-తూర్పు: ఇతరులకు అమ్మిన భూమి, పడమర: ఇదే సర్వేనెంబరులోని లక్కిరెడ్డి గారి శివారెడ్డి భూమి, ఉత్తరం: సర్వేనెం.335-2లోని భూమి, దక్షిణం: ధర్మవరం - మామిళ్ళపల్లి రోడ్డు.

Y.రామేశ్వర రెడ్డి, అడ్వకేట్, ATP Cell:9440565907

**ప్రకటన**

చింపిరి గంగాధర్ S/o C.చిన్నప్ప, D.No.25-579-1, ప్రియాంకనగర్, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా. Doc.No.5069/2007, సర్వే నెం.565లో 1 1/4 సెంట్ల ఇల్లును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ధర్మవరం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరార్లు ఉన్నచో 7 రోజుల లోపు ధర్మవరం శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి.

హద్దులు:తూర్పు: ప్లాట్ నెం.114, పడమర: 25 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఈ దినం గంగాధర్‌కు విక్రయించిన జాగా, దక్షిణం: అరిగెల వెంకట నరసమ్మ విక్రయించిన జాగా.

M.హుస్సేన్ బాషా, అడ్వకేట్, ధర్మవరం.

**ప్రకటన**

వనం మహేష్ S/o V.ఓబులేసు, D.No.4-400, శివానగర్, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా. Doc.No.1369/2022, సర్వే నెం. 395-1Aలో 0.78 సెంట్లను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ధర్మవరం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరార్లు ఉన్నచో 7 రోజుల లోపు ధర్మవరం శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి.

హద్దులు:తూర్పు: రస్తా, పడమర: పెద్దకోట్ల రంగయ్య ఆస్తి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పెద్దకోట్ల రంగయ్య ఆస్తి,

M.హుస్సేన్ బాషా, అడ్వకేట్, ధర్మవరం.

**ప్రకటన**

కె.అజ్మతుల్లా S/o K.గౌస్‌మొద్దీన్ సాబ్, D.No.2-338, మదీనా మసీద్ స్ట్రీట్ సర్కిల్, గోరంట్ల, శ్రీ సత్యసాయి జిల్లా. Doc.No.3927/2018, సర్వే నెం.86-3లో 31సెంట్ల ఖాళీ స్థలంను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ధర్మవరం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరార్లు ఉన్నచో 7 రోజుల లోపు ధర్మవరం శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి.

హద్దులు:తూర్పు: పాత చెరువుకట్ట, పడమర: మేదర చలపతి మరియు ఇతర భూములు, ఉత్తరం: సర్వే నెం.86-3లో బిషెడ్యూలు భాగం జమీను, దక్షిణం: సర్వేనెం.85-1లో బి షెడ్యూలుభాగం జమీను.

M.హుస్సేన్ బాషా, అడ్వకేట్, ధర్మవరం.

# శిథిలావస్థలో బడులు

● వర్షం వస్తే జలమయం ● పట్టించుకోని అధికార యంత్రాంగం



శిథిలావస్థలో కెంకెర, బొమ్మరసనపల్లి ప్రాథమిక పాఠశాలల భవనాలు, కెంకెరలో అర్ధంతరంగా ఆగిన అదనపు భవన నిర్మాణం

అగళి, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదు. చిన్న పిల్లలు చదువుకునే పాఠశాలల్లో వర్షాలు వస్తే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అగళి మండలంలోని బొమ్మరసనపల్లి, కసాపురం, ఎం.గొల్లహట్టి, కంబదహళ్లి, కెంకెర, నసనపల్లి, హెచ్‌డీ హళ్లి తండా ప్రాథమిక పాఠశాలలు పూర్తీ శిథిలావస్థకు చేరుకున్నాయి. వర్షం వస్తే జలమయం అవుతున్నాయని, విద్యార్థులు ఉండడానికి కూడా చోటులేదని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ పాఠశాలలను నాడు-నేడు కింద కూడా ఎంపిక చేయలేదు. వర్షం వచ్చినప్పుడు విద్యార్థులు బయట కూర్చుని పాఠాలు వింటున్నారు. హెచ్‌డీ హళ్లి తండా ప్రాథమిక పాఠశాల నాడు-నేడు కింద ఎంపికైనప్పటికీ మరమ్మతులు చేపట్టలేదన్నారు. కెంకెర గ్రామంలో పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోగా, మరో భవనం అర్ధంతరంగానే ఆగిపోయింది. ఉన్న ఒక్క గదిలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకుని ఏళ్లు గడిచినా మరమ్మతులు సైతం చేయించలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సమాజంలో చైతన్యం తెచ్చిన కనకదాస: మంత్రి



పెనుకొండలో మాట్లాడుతున్న మంత్రి సవిత, హిందూపురంలో కనకదాస విగ్రహం వద్ద టీడీపీ నాయకులు, కురుబలు, పావగడలో పాల్గొన్న రామ్మూర్తి స్వామీజీ

(ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్)

తన పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపిన గొప్ప సంస్కర్త భక్త కనకదాస అని బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. సోమవారం భక్తకనకదాస జయంతి ఉత్సవాల్లో భాగంగా పెనుకొండలో మంత్రి సవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు సమీపం నుంచి భక్తకనకదాస విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవుని సన్నిధిలో అందరూ ఒక్కటే అనేలా ప్రజలను చైతన్యం చేసిన మహర్షి కనకదాస అని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా కనకదాస జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు జీవో ఇచ్చారన్నారు. అప్పట్లో దేవాలయాల్లో కొందరికి మాత్రమే అనుమతులు ఉండేవని, ఆయన పాటల ద్వారా చైతన్యం చేసి ఆలయ ప్రవేశం చేయించి దేవుడి దర్శనం చేయించారని తెలిపారు. కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, నాయకులు మాధవనాయుడు, చిన్న వెంకటరాముడు, త్రివేంద్ర, బాబుల్‌రెడ్డి, రఘువీరచౌదరి, రామలింగ, షౌకత్, అనసూయమ్మ, కొత్తపల్లి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. హిందూపురం పట్టణంలో కురుబ కులస్థులు తెలుగుదేశంపార్టీ నాయకులు ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న కనకదాస విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. గోరంట్లలోని కనదాస విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కురబ సంఘం నాయకులు దేవానంద్, సత్యనారాయణ, వెంకటేష్, క్రిష్టప్ప, నారాయణస్వామి, శ్రీనివాసులు, మల్లికార్జున, రాఘవేంద్ర, సురేష్, రామమోహన్ తదితరులు పాల్గొన్నారు. అగళి మండలంలోని గారగుండనహళ్లి, కసాపురం, అగళిలో కనకదాస జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు. మడకశిర టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు లక్ష్మీనారాయణ, రంగేగౌడ్, మారుతిరెడ్డి, మంజునాథ్, లోకేష్ పాల్గొన్నారు. పావగడ పట్టణంలోని కాళిదాస హాస్టల్లో సర్వధర్మ శాంతిపీఠం అధ్యక్షుడు రామ్మూర్తిస్వామిజీ మాట్లాడుతూ కనకదాస సమ సమాజం సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ

పెనుకొండ రూరల్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పెనుకొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం రాంపురం వద్ద ఉన్న కస్తూరీబాగాంధీ ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు సైబర్‌నేరాలు, లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో విద్యార్థులు, మహిళలపట్ల కొంతమంది మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని, అలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. చిన్న పిల్లలు, మహిళలపై జరిగే నేరాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా ఆపద వస్తే డయల్ 100కు ఫోన్‌చేయాలన్నారు. డ్రగ్స్, గంజాయి వాడితే సమాజానికి ఎలా చేటు కలుగుతుందో తల్లిదండ్రులకు, సోదరులకు అవగాహన కల్పించాలన్నారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

## ఆలయాల్లో కార్తీక పూజలు

మడకశిర టౌన్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చంద్రమౌళేశ్వరస్వామి, మిట్టబండ ఆంజనేయస్వామి, అభయాంజనేయస్వామి, కోట వెంకటేశ్వరస్వామి, అంజనేయస్వామి ఆలయాల్లో కార్తీకమాస పూజలు నిర్వహించారు. సోమవారం చంద్రమౌళేశ్వరస్వామిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. అనేక మంది భక్తులు పా ల్గొని మొక్కుబడులను తీర్చుకొన్నారు. స్వామి వారికి అభిషేకా లు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. షిరిడీసాయినాధుడి ఆలయంలో విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఆంజనేయస్వామికి ఆకు పూజ, అభిషేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



గ్రామోత్సవం నిర్వహిస్తున్నభక్తులు



ప్రత్యేక అలంకరణలో చంద్రమౌళేశ్వరస్వామి

## కన్నడమాతకు ప్రత్యేక పూజలు

పావగడ, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 87వ కన్నడ సాహిత్య పరిషత్ రథోత్సవానికి తహసీల్దార్ వరదరాజు సోమవారం గౌరవ పూర్వకంగా పూజలు నిర్వహించి వీడ్కోలు పలికారు. ఆదివారం సాయంత్రం పావగడకు చేరుకొన్న సమ్మేళన రథం పావగడ ప్రాంతమంతా ఊరేగించి కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కట్టా నరసింహమూర్తి, మాజీ అధ్యక్షుడు ఆర్‌టీ ఖాన్ కన్నడాంబ భువనేశ్వరీమాతకు ఘనంగా పూజలు చేశారు. కన్నడ సాహితీపరులు కువెంపు, ధారాబేంద్రే, కర్ణాటక సంగీత పితామహులకు రథోత్సవంలో ఘనంగా పూజలు నిర్వహించారు.



కన్నడ మాత భువనేశ్వరికి వీడ్కోలు పలుకుతున్న అధికారులు

## పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి: సీపీఐ

పెనుకొండ టౌన్/గోరంట్ల/సోమందేపల్లి, నవంబరు18(ఆంధ్రజ్యోతి): అర్హులై ఇళ్లులేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇవ్వాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం పెనుకొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసీల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గోరంట్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఇంటి స్థలాల కోసం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పేదలకు న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ మారుతికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు సుధాకర్, సురేష్‌బాబు, వెంకటేష్, ఆంజనేయులు, రామక్రిష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు. సోమందేపల్లిలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పేదల సొంతింటికల సాకారం కావడంలేదన్నారు. అనంతరం డీటీ రెడ్డిశేఖర్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు నూర్ జహాన్, అంజినమ్మ, ఈశ్వరప్ప, కవిత, ఆంజనేయులు, గంగమ్మ, కేశవ తదితరులు పాల్గొన్నారు.



పెనుకొండ తహసీల్దార్‌కు వినతి పత్రం.. గోరంట్లలో ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

సంక్షిప్తం

## ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన



పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

పెనుకొండ, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా సోమవారం స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. కళాశాల గ్రంథాలయ విభాగంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో అన్నివిభాగాలకు చెందిన పుస్తకాలు లభ్యమవుతున్నాయని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఆయా అంశాల్లో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కేశవయ్య సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు, అధ్యాపకులు శ్రీదేవి, కాంతారావు, సువర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

రొళ్ల, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): రొళ్ల సబ్‌స్టేషన్ పరిధిలోని రొళ్ల, హొట్టేబెట్ట, హులికుంట, రత్నగిరి, కాకి, దొడ్డేరి గ్రామాల్లో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ నిజాముద్దీన్ తెలిపారు. 33/11 కేవీ రొళ్ల సబ్‌స్టేషన్ నందు అత్యవసర మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని, వినియోగదారులు గమనించాలని కోరారు.

## ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గంగాధర్ ప్రమాణ స్వీకారం

చిలమత్తూరు, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బేకరీ గంగాధర్ సోమవారం మంగళగిరి ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఛైర్‌పర్సన్‌గా ఉండవల్లి శ్రీదేవి ప్రమాణం తరువాత ఆయన డైరెక్టర్‌గా ప్రమాణం చేశారు. ఈ కార్పొరేషన్ ద్వారా అట్టడుగున ఉన్న మాదిగల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పార్టీకి, మాదిగల సమస్యల పరిష్కారానికి అనుక్షణం పనిచేస్తా అన్నారు.

## ప్రమాదంలో యువకుడికి గాయాలు

గోరంట్ల, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూదిలి సమీపంలో ద్విచక్ర వాహనం పాలవ్యాన్‌ను ఢీకొనడంతో సురేష్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. గుత్తివారిపల్లికి చెందిన సురేష్ సోమవారం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా బూదిలి వద్ద ముందు వెళ్తున్న పాలవ్యాన్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. తలకు బలమైన గాయం కావడంతో ముక్కు, చెవి నుంచి రక్తస్రావమయింది. బాధితుడికి గోరంట్ల ఆసుపత్రిలో ప్రథమ చికి త్సలు చేసి మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించారు.

## వృద్ధులకు దుస్తుల పంపిణీ



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

మడకశిర రూరల్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆమిదాలగొంది వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో సోమవారం కర్ణాటక రాష్ట్రం లింగదహళ్లికి చెందిన నాగరాజుశెట్టి 25 మంది వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమంలో అన్నదాన కార్యమం చేశారు. వారికి ఆశ్రమ అధ్యక్షుడు తిమ్మారెడ్డి కృతజ్ఞలు తెలిపారు.

## ఆలయాల్లో మంత్రి పూజలు



కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో మంత్రి సవిత

పెనుకొండ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రసిద్ధి చెందిన ఐముక్తేశ్వరస్వామి, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాల్లో మంత్రి సవిత సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాల వద్ద కార్తీక దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొక్సంపల్లి రామక్రిష్ణ, డాక్టర్ రంగనాథరెడ్డి, టీడీపీ నాయకులు త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, రమణమ్మ పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడాపరికరాల పంపిణీ



విద్యార్థులతో దాతలు, ఉపాధ్యాయులు

సోమందేపల్లి, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశ్యంతో ఎన్‌ఆర్‌ఐ నతన్‌రెడ్డి సహకారంతో సోమవారం క్రీడా పరికరాలను అందజేశారు. మండలంలోని చల్లాపల్లి ఉన్నత పాఠశాల 9, 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు వాలీబాల్, క్రికెట్, ఫుట్‌బాల్, పరికరాలతోపాటు దుస్తులు, బూట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ నతన్‌రెడ్డి తాత భాస్కర్‌రెడ్డి, హెచ్‌ఎం శోభ, పీడీ అలివేలమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 25న కలెక్టరేట్ ముట్టడి: సీఐటీయూ

హిందూపురం అర్బన్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న కలెక్టరేట్‌ను ముట్టడిస్తున్నట్లు సీఐటీయూ నాయకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్వీపర్లతో కలిసి సీఐటీయూ నాయకులు ఎంఈఓ గంగప్పకు వినతి అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకుడు రాము, స్వీపర్స్ యూనియన్ నాయకులు న రోజమ్మ, షాహిన, సాదిదా, హుసేన్‌బీ పాల్గొన్నారు.

ఘనంగా త్రిమూర్తుల

## జలధి మహోత్సవం



జలధి మహోత్సవానికి బయలుదేరిన స్వామివార్లు

రొళ్ల, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లహట్టిలో వెలిసిన వెంకటేశ్వర, చిత్రలింగేశ్వర, ఈరప్ప స్వామివార్లకు సోమవారం జలధి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 4 గంటల నుంచి వివిధ రకాల పూలమాలలతో చెరువు వద్దకు తరలించి గంగ పూజ చేశారు. వేలాది మంది భక్తులు జలది మహోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలను వినియోగించుకొన్నారు.

## విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ, ఎస్ఐ

పెనుకొండ రూరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సీఐ రాఘవన్ సూచించారు. సోమవారం మండలంలోని గుట్టూరు జడ్పీహెచ్‌ఎస్‌లో కియా ఎస్ఐ రాజేష్‌తో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మహిళా నేరాలు, చిన్నపిల్లలపై, సైబర్ క్రైమ్, గంజాయి వల్ల కలిగే నష్టాలు, రోడ్‌సేఫ్టీ, డయల్ 100 తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే సెల్‌ఫోన్ వాడటం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు.

## ఖాతాలను తెరుచుకోండి



బ్యాంక్ ఖాతాలను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ, పోస్టల్ ఇన్‌స్పెక్టర్

పెనుకొండ, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): తపాలాశాఖ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఎన్‌పీసీఐ లింక్‌కాని లబ్ధిదారులకు ఇండియా పోస్టల్ బ్యాంక్ ద్వారా ఐసీసీడీ ఖాతాలను తెరవడానికి అవకాశం కల్పించామని ఎంపీడీఓ నరేష్‌కృష్ణ, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ విమల్‌కుమార్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ఖాతాలను ప్రారంభించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సోమవారం ఎంపీడీఓ నరేష్‌కుమార్ దుద్దేబండ సచివాలయాన్ని సందర్శించి పోస్టాఫీస్, సచివాలయం నందు అర్హులైన వారికి ఆధునిక సాధికారత ప్రభుత్వ సదుపాయాల్లో ఎన్‌పీసీఐ లింక్ పొందడానికి అవకాశం ఉందన్నారు.

## సమస్యల పట్ల అధికారుల నిర్లక్ష్యం



ప్రజా వేదికలో పాల్గొన్న తహసీల్దార్, మరో ఇద్దరు

రొళ్ల, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పట్ల అధికారులు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమ వారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు ఇన్‌చార్జి తహసీల్దార్ షేక్షావలి నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈఓ శ్రీధర్, సూపర్‌వైజర్ సన్నక్క తప్ప మిగతా మండల అ ధికారులు ఎవరూ హాజరుకాలేదు. అత్యంత పారదర్శకంగా, జవాబుదా రితనంగా పనిచేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నా మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ తహసీల్దార్ మాట్లాడుతూ గైర్హాజరైన వారికి మెమో ఇస్తామని తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అధికారులు హాజరయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉత్తర పినాకిని నదికి ఎమ్మెల్యే గంగ పూజ



గంగపూజ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్, మాజీ మంత్రి వెంకటరమణప్ప

పావగడ, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): ఉత్తర పినాకిని నదికి అధికంగా నీరు చేరి పొంగి పొర్లుతుండటంతో ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేష్, మాజీ మంత్రి వెంకటరమణప్ప సోమవారం గంగ పూజ చేసి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పరిగి చెరు వు, జయమంగళి నది మరువపడి పొంగి పొర్లడంతో ఆ నీరంతా రొద్దం మీదుగా నాగలమడక ఉత్తర పినాకిని నదికి చేరుకొని అక్కడ కూడా పొంగిపొర్లడంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాల తరువాత ఉత్తర పినాకిని నది పొంగి పొర్లుతోందని స్థానికులు తెలిపారు.